జనం గుండె చప్పుడు


# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 13, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం








## యాక్..థూ.. ఇదేం చిల్లర రాజకీయం?!

- ఈనాడు, టీవీ వైసీపీకి గెలుస్తుందని చెప్పాయట
- సోషల్‌మీడియాలో చిల్లర ప్రచారం
- వైసీపీపై ఈసీకి వర్లరామయ్య ఫిర్యాదు
- రోత ప్రచారంపై జనం విస్మయం

2 లో



# ఉద్యోగుల ఉక్కుపాదం!

- నాడు ఉద్యోగులపై జగన్ ఉక్కుపాదం
- నేడు జగన్ పార్టీపై ఓట్లతో ఉద్యోగుల ఉక్కుపాదం
- పోటెత్తిన ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్
- గతంలో కంటే పెరిగిన ఓట్ల శాతం
- కసి తీరా ఓటేసిన ఏపీ ఉద్యోగులు
- ఉద్యోగ, పెన్షనర్ల కుటుంబాల ఓట్లు 30 లక్షలు
- మంత్రి కొట్టునే పరిగెత్తించిన ఉద్యోగుల ఆగ్రహం
- ఉద్యోగుల కాళ్లకు దణ్ణం పెట్టిన వైసీపీ అభ్యర్థులు
- పోస్టల్ బ్యాలెట్‌లో 'ఫ్యాను' రెక్కలు విరిచేసిన ఉద్యోగులు
- వైసీపీ కొంప ముంచిన టీచర్లు
- జగన్‌కు ఉద్యోగుల ఓట్లూ పాయె

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఉద్యోగులంటే ఒకప్పుడు పాలకులకు మహా భయం. వాళ్లు కన్నెర చేస్తే పీఠాలు కదులుతాయన్న భయం. అందుకే ప్రతి పాలకుడూ వారిని జాగ్రత్తగా చూసుకున్నారు. చంద్రబాబునాయుడు కూడా వారితో పనిచేయించి, తర్వాత 'ఫలితం' అనుభవించారు. ఆ తర్వాత ఆ అనుభవంతో విభజిత రాష్ట్రంలో, వారిని ఇంటల్లుడిలా చూసుకున్నారు. ఖజానా బోసిగా ఉన్నా వారిని తృప్తి పరిచారు.

అయినా ఉద్యోగుల ఆశ చావలేదు. ఇంకేదో ఆశించారు. 'అంతకు మించి'.. ఇస్తామని అప్పటి విపక్ష నేత-వైసీపీ అధినేత జగన్ హామీలు గుప్పించారు. దానిని నమ్మి ఉద్యోగులు రెండు చేతులతో ఓట్లేసి వైసీపీని గద్దెనెక్కించారు. ఆ మాట వారే చెప్పారు మరి! అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ వారిని మర్చిపోయారు. సీపీఎస్ రద్దు హామీ అమలు కుదరదన్నారు. బాబు జమానాలో ఒకటో తేదీన జీతాలు తీసుకున్న ఉద్యోగులు, పెన్షనర్లకు.. 15వ తేదీ కూడా అవి రావడం కష్టమైపోయింది. కొత్త కోరికల మాట దేవుడెరుగు. నెలకు జీతం సక్రమంగా ఇస్తే చాలన్న స్థాయికి వచ్చేశారు. డీఏలు దైవాధీనం లారీ సర్వీసులా మారింది. ఉద్యోగులపై ఏసీబీ దాడులు పెరిగాయి. ఎవరికీ ఉద్యోగ భద్రత లేకుండా పోయింది. దానితో 'జగన్ ఉద్యోగుల దూల బాగా తీర్చార'ని, సోషల్‌మీడియాలో ఉద్యోగులను వెటకారం చేయడం ప్రారంభమయింది.

ఉద్యోగ సంఘ నేతలు మాత్రం.. జగన్‌కు భజన సంఘాల్లా మారినా, ఉద్యోగులు వైసీపీ సర్కారుపై కుతకుతలాడారు. ప్రధానంగా టీచర్లపై జగన్ ఉక్కుపాదం మోపారు. విజయవాడకు మిగతా.. 2లో

## సమయం లేదు మిత్రమా...

**"సిరా చుక్క మౌనం పాటిస్తే సారా చుక్క రాజ్యమేలుతుంది**
**మేధావులు మౌనం పాటిస్తే మూర్ఖులు రాజ్యమేలుతారు"**

ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఆ మహాకవి చేసిన హెచ్చరిక నిజమేనని, గత ఐదేళ్లలో ఆంధ్రా ప్రజలకు అనుభవంలో అర్థమయింది. రిటైరయి కేవలం పెన్షన్ల మీదే ఆధారపడి, బతికేందుకు మందుబిళ్లలు వేసుకుంటున్న వృద్ధులు, బకాయిలు కళ్లచూడకుండానే తనువు చాలిస్తున్న విషాదకర పరిస్థితి జగన్ ఏలుబడిలో నిష్ఠుర నిజం.

చనిపోయిన పెన్షనర్లకు చివరకు మట్టిఖర్చులకూ దిక్కులేని విషాదం. ఆ మధ్య ఆంధ్రా పెన్షనర్ల పార్టీ అధ్యక్షుడు సుబ్బరాయన్ వ్యక్తం చేసిన ఈ ఆవేదన ఒక్కటి చాలు. ఏపీలో పెన్షనర్లు ఎంత దారుణంగా బతుకున్నారో చెప్పడానికి! తమ హక్కుగా రావలసిన బకాయిలను కూడా పప్పు బెల్లాల కింద తన పేరు కోసం పంచుతున్న జగన్ సర్కారుకు, పెన్షనర్లు జై కొడతారనుకోవడం అమాయకత్వమే. ఒక్క పెన్షనర్లే కాదు. ఏపీలో జీవించే సగటు మనిషి గోస ఇది!

పెన్షనర్లే కాదు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ, ఈ సర్కారు శాపంలా పరిణమిం చిందనేది నిష్ఠుర నిజం. ఉద్యోగ నేతలు పాలకులకు అమ్ముడు పోయారన్నది ఎంత నిజమో, నేటి పోలింగ్‌లో ఉద్యోగులు, సర్కారుకు వ్యతిరేకంగా ఓటు పోటెత్తారన్నదీ అంతే నిజం. నిజానికి ఏపీలో సంక్షేమ పథకాలు అందుకునే లబ్ధిదారులు తప్ప, ఏ ఒక్కరూ ఆనందంగా లేరన్నది, మనం మనుషులం అన్నంత నిజం. పన్ను చెల్లింపుదారుల మెడపై కత్తి పెట్టి వసూలు చేస్తున్న డబ్బును, తన కీర్తికాంక్ష కోసం పప్పు బెల్లాలుగా పంచడాన్ని సగటు ఓటరు ఎవరూ స్వాగతించరు.

పోనీ ఆ లబ్ధిదారులకేమైనా పుణ్యానికి పథకాలిస్తున్నారా అంటే అదీ లేదు. వందరూపాయలిచ్చి, వెయ్యి రూపాయలు అడ్డదారిన అడ్డగోలుగా దోపిడీ చేస్తున్న దారుణం. కన్నా లక్ష్మీనారాయణ మాటల్లో చెప్పాలంటే.. అది చాక్లెస్ ఇచ్చి నక్లెస్ కొట్టేసినట్లు! దానిని సదరు లబ్ధిదారులు ఎన్నికల ముందే గ్రహించి, కళ్లు తెరవడం శుభపరిణామం. కూల్చివేతతో మొదలైన జగన్ పాలన, పచ్చని చెట్ల నరికివేతతో ముగుస్తోంది. అంటే ఏదైనా ఏదైనా విధ్వంసమే!

నా అక్క చెల్లెళ్లు అని తరచూ సగర్వంగా చాటుకునే జగన్‌కు.. సొంత చెల్లి, తల్లి, బావ, చిన్నమ్మ, మరో చెల్లి ఎందుకు దూరమయ్యారన్న ప్రశ్నకు ఇప్పటికీ జవాబు లేదు. సొంత చెల్లికే రక్షణ కల్పించలేని అన్నయ్య, ఇక రాష్ట్రంలోని మహిళలకు ఏవిధంగా రక్షణ కల్పిస్తారో, మెదడున్న ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిందే. గత ఎన్నికల ముందు సకుటుంబ సపరివార సమేతంగా, జగన్ కోసం ప్రచారం చేసిన తల్లి-చెల్లి లేకుండానే, ఇప్పుడు జగన్ ఎందుకు ఒంటరి అయ్యారన్న ప్రశ్నలు, మహిళాలోకానికి రావడం సహజమే. చివరాఖరకు కన్న తల్లి కూడా కూతురినే గెలిపించమని కోరడం ఎవరికి సిగ్గుచేటు? కనీసం కొడుకన్న మొహమాటంతోనయినా జగన్‌ను గెలిపించమని కోరలేదంటే, ఆ తల్లి హృదయం ఎంత తల్లడిల్లి ఉంటుందన్నది తల్లి మనసుకే తెలుసు.

నిజానికి ఐదేళ్ల జగన్ పాలనలో మెరుపుల కంటే మరకలే ఎక్కువ. రాజరికం అంతరించి, ప్రజాస్వామ్యం అవతరించిన తర్వాత కూడా, రాజరికాన్ని అమలు చేసిన ఘనత జగన్‌దే. ఈ విషయంలో ఆయనకు తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ మార్గదర్శి కావచ్చు. పార్టీ జెండాను భుజం పుళ్లు పడేలా మోసి, జగన్‌ను అధికారంలోకి తీసుకువచ్చిన నాయకులకు దర్శనం ఇవ్వక పోవడం నియంత పోకడనే.

చివరకు మంత్రులు- ఎంపీలు- ఎమ్మెల్యేలను అంగుష్ఠమాత్రులను చేసి, సలహాదారులతో పాలన నడిపిన జగన్ వైఖరిని, ఆత్మగౌవరం ఉన్న ఏ ఒక్కరూ స్వాగతించరు. కానీ అందుకు భిన్నంగా వారంతా.. తాడేపల్లి చూరుపట్టుకుని వేళ్లాడుతున్నారంటే, వారికి ఆత్మాభిమానం ఉందా? లేదా? అన్నది నేడు ఓట్లు ప్రజలే నిర్ణయించాలి.

తానొక దైవాంశసంభూతుడనన్న భావన.. తన కోసం అంతా జీవించాలన్న కోరిక.. తాను డబ్బులిస్తున్నాను కాబట్టి ఎవరూ ప్రశ్నించకూడదన్న తత్వం.. తనతో మాట్లాడటమే ఎదుటివారి అదృష్టం అనుకునే అహంకారం.. పదహారణాల నియంత లక్షణమన్నది ప్రజాస్వామ్యవాదుల ఉవాచ.

రాజకీయాల్లో ప్రత్యర్థులే తప్ప శత్రువులుండకూడదు. ఉమ్మడి రాష్ట్ర రాజకీయాలు అలాగే సాగాయి. కానీ గత ఐదేళ్లలో జగన్ కళ్లకు, ప్రత్యర్థులు కాకుండా శత్రువులే కనిపించటం ప్రజాస్వామ్యం చేసుకున్న దౌర్భాగ్యం. చంద్రబాబునాయుడును నంద్యాల నుంచి చెరపట్టి, రాజమండ్రి చెరసాలలో వేసిన వైనం జగన్‌లోని నియంతను పాలితులకు పరిచయం చేసింది. ఆ తర్వాత తెలుగు రాష్ట్రాల్లో పోటెత్తిన తిరుగుబాటును చివరకు ఢిల్లీ బాదుషాలు కూడా గుర్తించడం అనివార్యమయింది.

అంతకుముందు నర్సాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజును కూడా హైదరాబాద్ నుంచి చెరపట్టి, గుంటూరుకు తీసుకువచ్చిన రాజ్యహింస, జగన్‌లోని ప్రతీకారేచ్ఛకు అద్దం పట్టింది. ఏబీ వెంకటేశ్వరరావు అనే ఐపిఎస్ అధికారికి పోస్టింగు ఇవ్వకుండా వేధించి, ఆయనకు వ్యతిరేకంగా ప్రజల డబ్బును లాయర్లకు పోసిన జగన్ వైఖరి ముందు, నియంతలు కూడా దిగదుడుపే.

మిగతా.. 2లో



## నంద్యాల ఎస్పీ రఘువీరా రెడ్డిపై చర్యలు

- ఎస్పీవో రవీంద్రనాథ్ రెడ్డి, సీఐ రాజారెడ్డిపైనా శాఖాపరమైన విచారణ
- ఈసీ ఆదేశం

నంద్యాల,మహానాడు:

నంద్యాల ఎస్పీ రఘువీరారెడ్డిపై చర్యలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికల కోడ్ అమల్లో విఫలమైన ఎస్పీపై ఛార్జెస్ ఫైల్ చేయాలని ఈసీ ఆదేశించింది. ఎస్పీతో పాటు ఎస్‌డీపీవో రవీంద్రనాథ్రెడ్డి, సీఐ రాజారెడ్డిపైనా శాఖాపరమైన విచారణ జరపాలని డీజీపీకి ఉత్తర్వులు జారీ చేసింది.

నంద్యాలలో సినీ నటుడు అల్లు అర్జున్ పర్యటన వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. ఆయన పర్యటనకు రిటర్నింగ్ అధికారి ముందస్తు అనుమతులు ఇవ్వలేదు. నంద్యాల ఎమ్మెల్యే, వైకాపా అసెంబ్లీ అభ్యర్థి శిల్పా మిగతా.. 2లో

## మధ్య తరగతిపై మోదీ మంత్రం

- జగన్‌పై ఆరోపణలతో తటస్తులలో కూటమిపై సానుకూల వైఖరి
- మోదీనే జగన్ ఓడిపోతున్నారని చెప్పిన తర్వాత మారిన మధ్య తరగతి మనసు
- చంద్రబాబు సీఎం అవుతున్నారన్న మోదీ
- దానితో ఓడిపోయే జగన్ పార్టీకి ఓటు ఎందుకన్న భావన
- తటస్తులు, విద్యావంతులు, మార్వాడీలు, బ్రాహ్మణ, వైశ్య వర్గాల్లో కూటమిపై సానుకూలత
- ఏపీలో మోదీ ప్రచారంతో పెరగనున్న కూటమి సీట్లు
- తెలంగాణలోనూ ఇదే వైఖరి
- తెలంగాణలో అభ్యర్థులపై వ్యతిరేకత ఉన్నా మోదీని చూసే ఓటు
- కిషన్‌రెడ్డిపై సొంత పార్టీలోనే వ్యతిరేకత.. అయినా మోదీపై సానుకూలత
- పదవులు వచ్చిన తర్వాత ఎంపీలలో అహంకారం పెరిగిందంటున్న సొంత పార్టీ క్యాడర్
- తమను చూసి కాకపోయినా మోదీని చూసి ఓటేస్తారన్న ధీమా
- మధ్యతరగతి మనసు గెలిచిన మోదీ







(అన్వేష్)

ప్రధాని మోదీ రెండో దశ ప్రచారం ఏపీలో కూటమి ఎక్కువ సీట్లు పెంచేందుకు కారణ మవుతోంది. తెలంగాణలో కూడా తటస్థులు, మధ్యతరగతి, ఉద్యోగ వర్గాలతోపాటు.. బ్రాహ్మణ, వైశ్య, మార్వాడీ, ఉత్తరాది ఓటర్లు బీజేపీ వైపు మొగ్గు చూపేందుకు, మోదీ ప్రచారం దోహదపడనుంది.

సికింద్రాబాద్ ఎంపీగా ఉన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై సగటు బీజేపీ కార్యకర్త తీవ్ర అసంతృప్తితో ఉన్నాడు. కార్యకర్తలను పట్టించుకోకపోవడం, అందుబాటులో లేకపోవడం, సరైన విధంగా స్పందించకపోవడం వంటి కారణాలే దానికి కారణం. అయితే వారంతా మోదీని చూసి పార్టీకి పనిచేసే పరిస్థితి. కార్యకర్తలు ఓటేయకపోయినా మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 13, మే 2024




తిరుమల శ్రీవారిని దర్శించుకున్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు


# యాక్..థూ.. ఇదేం చిల్లర రాజకీయం?!

### ఈనాడు, టీవీ5 వైసీపీ గెలుస్తుందని చెప్పాయట
### సోషల్‌మీడియాలో చిల్లర ప్రచారం
### వైసీపీపై ఈసీకి వర్లరామయ్య ఫిర్యాదు
### రోత ప్రచారంపై జనం విస్మయం

(మార్తి సుబ్రహ్మణ్యం)

మనిషి శవాన్ని మోసుకుంటూ మధ్యలో కాసేపు కిందకు దించుతారు. మళ్లీ బతుకుతాడన్న దింపుడుకళ్లెం ఆశ. ఉత్తిదే. ఆ శవం ఛస్తే లేవదు. ఎందుకంటే అతరు చనిపోయాడు కాబట్టి. అది ఆ శవాన్ని మోసే వారికీ తెలుసు. కాకపోతే అదో చివరి ఆశ. ఇప్పుడు ఏపీలో కూడా ఇలాంటి చిల్లర శవ రాజకీయాలకు తెరలేచింది. అది కూడా పోలింగుకు ఒకరోజు మధ్య. ఇది కూడా ఒకరకంగా దింపుడు కళ్లెం ఆశలాంటిదే!

ఇంతకూ విషయమేమిటంటే.. వైసీపీని తీవ్రంగా వ్యతిరేకించే




ఈనాడు దినపత్రిక, టీవీ 5 చానెళ్లు, ఎన్నికల్లో వైసీపీ గెలవబోతోందని.. ప్రభుత్వ ఉద్యోగులంతా వైసీపీకే ఓటు వేయాలని నిర్ణయించుకున్నారట. ఆ మేరకు ఈనాడు పేరిట ఒక వార్తా కథనం, టీవీ 5లో ఒక స్క్రీన్‌షాట్ సోషల్‌మీడియాలో వదిలారు. అదో శునకానందం!

మెడపై తల ఉన్న వారెవరూ ఆ రెండు మీడియా సంస్థలూ వైసీపీకి జైకొడతాయని అనుకోరు. అలా అనుకున్నవారు ఆంధ్రాలో దొరికే బూమ్‌బూమ్ బీర్లుతాగేవారి కింద లెక్క. అందాకా ఎందుకు? సీఎం జగన్ ప్రతి సభలోనూ ఈనాడు, టీవీ 5ని తిట్టిపోస్తుంటారు. ఆ విషయం కూడా తెలియని, తెలివిలేని




సోషల్‌మీడియా సైన్యం ఒక కట్టుకథను జనంలోకి వదిలితే, దానిని నమ్మడానికి ఆంధ్రా ఓటర్లేమైనా అమాయకులా? వెర్రిబాగులవాళ్లా?

ఈ శునకానంద ప్రచారం... జగన్ తన పార్టీని టీడీపీలో విలీనం చేస్తున్నట్లు.. ప్రధాని మోదీ కాంగ్రెస్‌కు ఓటేయని పిలుపు నివ్వడం.. సోనియాగాంధీ బీజేపీకి ఓటు వేయమని కోరటం.. అసదుద్దీన్ ఓవైసీ ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరడం.. కేసీఆర్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నారనడం.. కేఏ పాల్‌కు అమెరికా అధ్యక్ష పదవి వచ్చిందని చెప్పుకోవడం లాంటిదే! ఎందుకంటే ఎవరూ నమ్మేవారు కాదు. ప్రజల చెవిలో పువ్వుపెట్టడమే.

వైసీపీ సోషల్‌మీడియా దళపతి సజ్జల భార్గవ్‌రెడ్డి సారథ్యంలోనే ఇలాంటి చిల్లర ప్రచారం చేస్తున్నందున, ఆయనపై చర్యలు తీసుకోవాలని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఈసీకి ఫిర్యాదు చేశారు. రేపు ఈనాడు- టీవీ5 యాజమాన్యాలు కూడా బెజవాడలో కాకుండా, హైదరాబాద్ సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. కాగల కార్యం తెలంగాణ పోలీసులు తీరుస్తారన్నది రాజకీయ విశ్లేషకుల ఉవాచ.

# ఉద్యోగుల ఉక్కుపాదం!

(మొదటిపేజీ తరువాయి..)

వచ్చేందుకు ప్రయత్నించిన ఉద్యోగులను, ఎక్కడికక్కడ అరెస్టులుచేశారు. ముఖ హాజరు పేరుతో వారిని వేధించారు. జగన్‌కు భజన చేసే ఐఏఎస్ అధికారి వచ్చి, ఆకస్మిక తనిఖీల పేరిట రాష్ట్రంలోని టీచర్లను హడలెత్తించారు. ఇవన్నీ ఉద్యోగులలో వైసీపీ సర్కారు వ్యతిరేకతకు కారణమయ్యాయి.

ఆ ఆగ్రహం-అసంతృప్తి పోస్టల్ బ్యాలెట్ రూపంలో చూపించారు. గతంలో పోస్టల్ బ్యాలెట్‌ను పార్టీల ప్రతినిధి చేతికి ఇచ్చే పద్ధతి ఉండేది. దానితో వారిని ప్రలోభపెట్టడం సులభమయ్యేది. ఇప్పుడు ఆ పద్ధతి మార్చారు. దానితో ఉద్యోగులు ప్రతీకారం తీర్చుకున్నారు. ఉద్యోగుల వ్యతిరేకత గ్రహించిన వైసీపీ సర్కారు.. పోస్టల్ బ్యాలెట్ సంఖ్యను తగ్గించేందుకు విశ్వప్రయత్నం చేసినా, ఈసీ జోక్యం చేసుకుని గడువు పొడిగించడంతో అది విఫలమయింది.

ఉద్యోగులు తమకు వ్యతిరేకంగా ఉన్నారని గ్రహించిన వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు వాళ్ల కాళ్లబేరానికి రావలసి వచ్చింది. జగన్‌ను కాదు. మా ముఖం చూసి ఓటేయండని ప్రాధేయపడాల్సి వచ్చింది. తాజాగా పోస్టల్ బ్యాలెట్ సెంటరుకు వచ్చి, ఓటేయమని అభ్యర్థించిన మంత్రి కొట్టు సత్యనారాయణను, కారు ఎక్కేంతవరకూ ఉద్యోగులు తరమికొట్టారు.

అంటే జగన్ సర్కారుపై ఉద్యోగుల ఆగ్రహజ్వాల, ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఇక మరికొందరు వైసీపీ ఎమ్మెల్యేలు, ఓటేసేందుకు వెళుతున్న ఉద్యోగుల కాళ్లు నిస్సిగ్గుగా మొక్కిన వైనం పరిశీలిస్తే.. ఉద్యోగులు కొంపముంచుతారన్న సంగతి, వైసీపీ అభ్యర్థులకు ముందస్తుగా తెలిసిపోయినట్టయింది. ఇవన్నీ సోషల్‌మీడియాలో అందరూ దర్శించిన దృశ్యాలే.

నిజానికి రాష్ట్రంలో పోస్టల్ ఓటు వినియోగించుకున్న ఉద్యోగుల సంఖ్య 5 లక్షలమందిగా తేలింది. లోక్‌సభ స్థానాలకు 4,44,216 , అసెంబ్లీ స్థానాలకు 4,44,218 పోస్టల్ ఓట్లు పోలయ్యాయి. ఆఖరిరోజు పార్లమెంటు నియోజకవర్గాలకు 11,374, అసెంబ్లీ నియోజకవర్గాలకు 11,370 ఓట్లు పోలయ్యాయి. నెల్లూరు ఎంపీ నియోజకవర్గంలో అత్యధికంగా 22,650 ఓట్లు, అమలాపురంలో 14,526 అత్యల్పంగా ఓట్లు పోలయ్యాయని ఈసీ ప్రకటించింది.

### కొంపముంచింది టీచర్లే

ముఖ్యంగా వైసీపీ సర్కారును వీలైనంత వరకూ భ్రష్టు పట్టించింది టీచరు వర్గమే. సమాజాన్ని ప్రభావితం చేసే వర్గమైన టీచర్లు చెప్పే మాట ప్రజలు ఆలకిస్తారు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుంది. గ్రామీణ ప్రజలు ఎక్కువగా టీచర్ల సలహాలు తీసుకుంటారు. వారితో ఎక్కువ మమేమవుతారు. ఆ రకంగా ఒక టీచరు పదిమందిని సులభంగా ప్రభావితం చేసే ప్రమాదం ఉంది. టీచర్లకు ముఖ హాజరు పెట్టాలని నిర్ణయించిన తర్వాత, వారంతా జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మౌత్ పబ్లిసిటీ ప్రారంభించారు.

మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే బతకడం కష్టమన్న ప్రచారాన్ని క్షేత్రస్థాయికి చేర్చారు. దానితో టీచర్లను ఎన్నికల విధుల్లో హాజరుకాకుండా ఉండేలా నిర్ణయించింది. ఫలితంగా మళ్లీ రెచ్చిపోయిన టీచర్లు, జగన్ వ్యతిరేక ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఇప్పుడు గ్రామాల్లో ప్రజలు చెబుతున్న అభిప్రాయాలన్నీ, టీచర్ల హితబోధల సౌజన్యమే కావడం ప్రస్తావనార్హం.

నిజానికి రాష్ట్రంలో 30 లక్షల మంది ఉద్యోగ, రిటైర్డు ఉద్యోగుల కుటుంబాలకు ఓట్లు ఉన్నాయి. వారిలో జగన్‌పై కులాభిమానం-మతాభిమానంతో ఒకటి, అర శాతం వైసీపీకి ఓటు వేసినా.. మిగిలినవారంతా జగన్‌కు వ్యతిరేకంగానే ఓట్లు వేస్తారని, ఉద్యోగ సంఘ నేతలు చెబుతున్నారు.

దానికి గతంలో కంటే ఈసారి పెరిగిన బ్యాలెట్ ఓట్లే నిదర్శనంగా కనిపిస్తోంది. 2014లో 5.69 పెరుగుదలతో 78.41శాతం మంది పోస్టల్ ఓట్లు వినియోగించుకున్నారు. ఇప్పుడు 1.23 పెరుగుదలతో 79.64 శాతం పెరగడం బట్టి.. ఉద్యోగులు జగన్ సర్కారుపై, ఏ స్థాయిలో కసితీరా ఓటేశారో స్పష్టమవుతోంది.

# మధ్య తరగతిపై మోదీ మంత్రం

(మొదటిపేజీ తరువాయి..)

మధ్యతరగతి ప్రజలు బీజేపీకి ఓటేసేందుకు సిద్ధపడుతున్న వైనం. తెలంగాణ అంతటా ఇదే పరిస్థితి. ఆ రకంగా మోదీ మంత్రంతో బీజేపీ బయటపడేలా కనిపిస్తోంది.

తెలుగు రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికలకు సంబంధించి.. ఏపీలో ఈసారి బీజేపీ అసెంబ్లీ-పార్లమెంటులో ఖాతా తెరిచేందుకు సిద్ధమవుతోంది. తెలంగాణలో ఇప్పుడున్న స్థానాలకు ఒకటి, రెండు అదనంగా సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. దానికి కారణం ప్రధాని మోదీ ప్రచారం. నిజానికి తెలంగాణలో బీజేపీ సిట్టింగ్ ఎంపీలలో ధర్మపురి అర్వింద్ తప్ప, మిగిలిన వారందరిపైనా సొంత పార్టీలోనే, తీవ్ర వ్యతిరేకత ఉంది. చాలామందికి మంత్రులు-ఎంపీలయిన తర్వాత, అహంకారం వచ్చిందనే విమర్శ క్షేత్రస్థాయి కార్యకర్తల్లో బలపడింది.

ప్రధానంగా కేంద్రమంత్రి-సికింద్రాబాద్ ఎంపి గంగాపురం కిషన్‌రెడ్డిపై, కింది స్థాయి కార్యకర్త నుంచి నియోజకవర్గస్థాయి నాయకుల దాకా, పీకల్లోతు ఆగ్రహం-అసంతృప్తి నెలకొంది. ఎవరికీ పనులు చేయకపోవడం, కార్యకర్తలను పట్టించుకోకపోవడం, సీనియర్లను గౌరవించకపోవడం, సరైన విధంగా స్పందించకపోవడం, ఎవరికీ అందుబాటులో లేకపోవడం, ఇప్పటిదాకా సీనియర్లకు చిన్నపాటి నామినేటెడ్ పదవులు కూడా ఇప్పించకపోవడం, గత కార్పొరేషన్ ఎన్నికల్లో కష్టపడిన వారికి, సీట్లు ఇవ్వకపోవడం వంటి కారణాలతో కిషన్ రెడ్డిపై అసంతృప్తి తీవ్రంగా ఉంది.

సికింద్రాబాద్‌లో కంటే, ఆయన ఢిల్లీలోనే ఎక్కువ ఉండటం దానికి ఒక కారణం. కేంద్రమంత్రి అయిన తర్వాత ఆయన తీరు మారిందని, ఎమ్మెల్యేగా ఉన్న కిషన్‌రెడ్డికి-కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డికి చాలా తేడా ఉందని, పార్టీ నేతలు బహిరంగంగానే విశ్లేషిస్తున్నారు. అదే గతంలో ఎంపీ- మంత్రిగా పనిచేసిన బండారు దత్తాత్రేయ, ఢిల్లీలో తక్కువ-స్థానికంగా ఎక్కువగా ఉండేవారు.

అప్పట్లో ఆయనను సికింద్రాబాద్ సెంట్రల్ మినిస్టర్ అని పిలిచేవారు. దత్తాత్రేయ సగటు కార్యకర్తకు సైతం అందుబాటులో ఉండటంతోపాటు, పలువురు నేతలకు నామినేటెడ్ పదవులు ఇప్పించారు. అనేకమందిని ప్రోత్సహించి వారిని కార్పొరేటర్లు, నియోజకవర్గ నేతలను చేశారు. కానీ కిషన్‌రెడ్డి మాత్రం పార్టీలో, తాను తప్ప ఎవరినీ ఎదగనీయకుండా వ్యవహరిస్తున్నారన్న భావన, పార్టీ వర్గాల్లో స్థిరపడింది. పైగా సొంత కులాన్ని బాగా ప్రోత్సహిస్తారన్న విమర్శలు కూడా లేకపోలేదు.

ఈ క్రమంలో గత కొద్దిరోజుల క్రితం, పార్టీ కార్యకర్తలే సోషల్‌మీడియాలో ఆయనను ట్రోల్ చేసి, కామెంట్లు పెట్టిన వైచిత్రి. ఇలాంటి పరిస్థితిలో కార్యకర్తలు.. కిషన్‌రెడ్డి కోసం మన స్ఫూర్తిగా పనిచేయకుండా, ఫొటో ప్రచారాలకు పరిమితమవుతున్నారు. ఇంటింటికీ కరపత్రాలు పంపిణ చేయించి, చేతులు దులిపేసుకుంటున్నారు. దాదాపు 7 నియోజకవర్గాల్లో కార్యకర్తలు-నేతలు కలసి నటిస్తున్న పరిస్థితి కనిపిస్తోందని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. “బిజీగా ఉన్న కిషన్‌రెడ్డిని ఫ్రీ చేయిస్తే అందరికీ అందుబాటులో ఉంటార”న్న వ్యంగ్య వ్యాఖ్యలు నేతల నుంచి వినిపిస్తుండటం ప్రస్తావనార్హం. దానితో ఆయన గెలుపుపై సహజంగానే సందేహాలు ఏర్పడ్డాయి.

అదీగాక నియోజకవర్గంలో ఉన్న దాదాపు నాలుగులక్షల మంది మైనారిటీలు కాంగ్రెస్ వైపే చూస్తున్నారు. అటు హిందువుల ఓట్లను కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్, బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావు చీల్చుకుంటున్న పరిస్థితి. గత ఎన్నికల్లో అంటే టీఆర్‌ఎస్-కాంగ్రెస్ అభ్యర్థులిద్దరూ యాదవ కులానికి చెందిన వారు కావడంతో, కిషన్‌రెడ్డి విజయం సులభమైంది. ఇప్పుడు అధికారంలో కూడా ఉన్న కాంగ్రెస్ బలంగా ఉంది. అంటే కాంగ్రెస్‌కు సానుకూల పరిస్థితి అన్నమాట.

ఈ క్రమంలో జరిగిన మోదీ పర్యటన కూటమి ఆశలను చిగురింపచేశాయి. ప్రధానంగా తటస్తులు, మధ్య తరగతి, విద్యావంతులు, బ్రాహ్మణ-వైశ్య-మార్వాడీ వర్గాలు బీజేపీ వైపు చూస్తుండటం, కొంత సానుకూల అంశంగా మారింది. అంటే అభ్యర్థులపై వ్యతిరేకత ఉన్నప్పటికీ, మోదీపై ఉన్న అభిమానమే అభ్యర్థులను కాపాడుతున్నట్లు కనిపిస్తోంది. అటు కిషన్‌రెడ్డి వర్గం కూడా.. ఆయనపై వ్యతిరేకత ఉన్నప్పటికీ మోదీని చూసి, మధ్యతరగతి వర్గాలు పార్టీకి ఓటేస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ అంతటా బీజేపీ పరిస్థితి ఇదే.

అటు ఏపీలో దీనికి కొంచెం భిన్నమైనప్పటికీ, మోదీ పర్యటన తర్వాత కూటమికి 10 నుంచి 20 సీట్లు పెరిగే అవకాశాలు కనిపించాయి. నిజానికి మోదీ చిలకలూరిపేట సభలో జగన్‌పై కించిత్తు విమర్శ చేయలేదు. దానితో బీజేపీ కూటమిలో ఉన్నా వైసీపీతోనే ఉందన్న భావన మధ్యతరగతి, విద్యావంతులు, బ్రాహ్మణ -వైశ్య-మార్వాడీ వర్గాల్లో ఏర్పడింది. డీజీపీ-సీఎస్‌ను బదిలీ చేయకపోవడం కూడా ఆ అనుమానాలు మరింత పెంచాయి.

కానీ రెండవ విడత ప్రచారానికి వచ్చిన మోదీ, సీఎం జగన్‌పై నేరుగా విమర్శల దాడి ప్రారంభించడంతో పరిస్థితి మారింది. జగన్ అవినీతిని తూర్పారపట్టడం, అవినీతి, రౌడీరాజ్యాన్ని అంతం చేస్తామని ప్రకటించటంతో, అప్పటివరకూ ఊగిసలాడుతున్న మధ్యతరగతి-విద్యావంతులు-బ్రాహ్మణ-వైశ్య-మార్వాడీ వర్గాలు- ప్రధానంగా తటస్థులు, కూటమి వైపు మొగ్గు చూపేందుకు కారణమయ్యాయి.

ముఖ్యంగా టీడీపీతో పొత్తు ఇష్టం లేని బీజేపీ వర్గాలు కూడా, గెలుపు కోసం పనిచేయాల్సిన అనివార్య పరిస్థితి. మోదీ-అమిత్‌షా ప్రచారం ఫలితంగా, కూటమి ఖాతాలో దాదాపు 20 సీట్లు కలిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీజేపీ అభ్యర్థులు సుజనాచౌదరి, సత్యకుమార్, విష్ణుకుమార్‌రాజు, సీఎం రమేష్, పురందీశ్వరి వంటి అగ్రనాయకుల విజయానికి మోదీ-షా పర్యటనలు టానిక్‌లా పనిచేశాయి.

‘మోదీ అంతటి నాయకుడే జగన్ ఓడిపోతున్నాడు. చంద్రబాబు సీఎం అవుతున్నాడు. ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పడబోతోంది అని విస్పష్టంగా ప్రకటించిన తర్వాత సహజంగానే పరిస్థితి మారుతుంది. తటస్తుల ఆలోచన మారుతుంది. మోదీ చెప్పిన తర్వాత కూడా తటస్థులు జగన్‌కు ఎలా ఓటేస్తారు? మోదీ మాటల ప్రభావం బ్రాహ్మణ-వైశ్య-మార్వాడీ వర్గాల్లో బలంగా ఉంటుంది.

వారి సంఖ్య తక్కువైనప్పటికీ అవి కనీసం 20 నియోజకవర్గాల్లో ఫలితాన్ని మారుస్తాయి’ అని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# నంద్యాల ఎస్పీ రఘువీరా రెడ్డిపై చర్యలు

(మొదటిపేజీ తరువాయి..)

రవిచంద్రకిశోర్‌రెడ్డి ఇంటికి శనివారం ఉదయం అల్పాహారానికి అల్లుఅర్జున్ వచ్చారు. వైకాపా శ్రేణులు వ్యూహాత్మకంగా పట్టణ శివారు నుంచే భారీ వాహనాలు, మోటారు సైకిళ్లతో ప్రదర్శనగా పట్టణంలోకి ఆయనను తీసుకు వచ్చాయి. ఆయన పర్యటనకు అధికారిక అనుమతులూ లేకపోయినా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

ఈ విషయాన్ని కొందరు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఒకవైపు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఉండగా, ఇంచుమించు అదే సమయంలో హీరో అర్జున్ పర్యటన ఉండటంతో జిల్లా కేంద్రంలో కొంతసేపు ఉత్కంఠ నెలకొంది.

ఈ నేపథ్యంలో పోలీసుల తీరుపై ఫిర్యాదులు అందడంతో ఎన్నికల సంఘం స్పందించింది.

## సమయం లేదు

# మిత్రమా...

(మొదటిపేజీ తరువాయి..)

పాలకులను బట్టే పాలితులు. సీఎం ఎలా ఉంటే అధికారులూ అలాగే పనిచేస్తారు. కానీ ఆంధ్రాలో పనిచేసే కొంతమంది అధికారులకు, మరీ ఎక్కువ సాగిలబడిన ఫలితంగా వెన్నుపూస కూడా ఒంగిపోవడం దురదృష్టం. ఇలా జగన్ ఐదేళ్ల పాలనా వైభవం గురించి చెబితే భారతం. రాస్తే రామాయణం!

ఏపీలో రోడ్లు అధ్వానం. పక్క రాష్ట్రాల కంటే పెట్రోలు రేటు ఎక్కువ. మహిళలు-దళితులు-మైనారిటీలు చివరకు వికలాంగులపైనా దాడులు నిత్యకృత్యమయింది. ఒక దళిత డ్రైవర్‌ను చంపేసి, అతని శవాన్ని ఇంటికి డెలివరీ చేసిన అధికార పార్టీ ఎమ్మెల్సీ.. దర్జాగా సీఎం పక్కన తిరుగుతున్నారంటే, రాజ్యం ఎవరికి భోజ్యం అయిందన్నది ప్రశ్న.

మాస్కు అడిగిన పాపానికి ఒక దళిత డాక్టరు చేతులు కట్టేసి, మండుటెండల్లో పడుకోబెట్టి ఆయన చావుకు కారణమైన రాక్షసత్వాన్ని, దళితులు గుర్తు పెట్టుకోలేరనుకోవడం భ్రమ. చివరకు సొంత బాబాయ్‌ను చంపిన హంతకులకే శిక్ష వేయించలేని పాలకుడి జమానాను, జనం మళ్లీ కోరుకుంటారనుకోవడం వెర్రితనమే. ఒకవేళ అలా కోరుకున్న వారిని ఆ దేవుడు కాపాడలేరు.

అందుకే ప్రజాస్వామ్యవాదులు, చదువుకున్న వారు, విజ్ఞానవంతులు కళ్లు తెరవాలి. గత ఐదేళ్ల పాలనలో జరిగిన అరాచాలు గుర్తు చేసుకుని పోలింగ్ సెంటర్లకు కదలాలి. మీ ఓటు నియంతలకు వ్యతిరేకంగా పోటెత్తాలి. ప్రజలను బిచ్చగాళ్లుగా మార్చిన పాలకులకు మీ ఓటుతో చరమగీతం పాడాలి. ప్రజాస్వామ్యాన్ని సమాధి చేసి రాజరిక వ్యవస్థను తెచ్చిన రాజులపై మీ ఓటు తిరుగుబాటు అస్త్రం కావాలి.

రాజ్యం విసిరే పథకాలతో సోమరిపోతులుగా ఉండాలా? లేక చేపలు పట్టడం నేర్పించి, బతుకుమీద భరోసా కల్పించే కూటమి కావాలో తేల్చుకునే రోజుది. తాత ముత్తాలు సంపాదించుకున్న భూముల పుస్తకాలపై పాలకుడి ఫొటో వేసినా, కిక్కురుమనలేని చేవచచ్చిన చేష్టలుడిగిన చైతన్యాన్ని, ఈఒక్కరోజైనా మేల్కొనకపోతే.. సెలవింక డెమోక్రసీ సిరిసిరిమువ్వ! అందుకే సమయం లేదు మిత్రమా?... సంధా? సమరమా?.. బానిసత్వమా? స్వేచ్ఛాస్వాతంత్ర్యమా?.. తిరోగమనమా? పురోగమనమా?.. ఓటు మీది. బతుకు మీది! ఆటవిక రాజ్యం కావాలా? ఆధునిక పాలన పాలన కావాలా? నిర్ణయం మీది. భవిష్యత్తు మీది. ఓటును నియంతలపై బ్రహ్మాస్త్రంలా మీ ఓటును సంధిస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు. లేకపోతే జనజీవనానికి పెను విపత్తే.

(మార్తి సుబ్రహ్మణ్యం)

3

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 13, మే 2024



# సుజనా చౌదరి విజయం నల్లేరు మీద నడకే

- నియోజకవర్గ అభివృద్ధికి కుల సంఘాల నేతల సలహాలు స్వీకరిస్తా
- వివిధ కుల సంఘాల నేతలు

విజయవాడ,

పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి వై ఎస్ సుజనా చౌదరి కి మద్దత్తు పలికిన వివిధ కుల సంఘాల నేతలు ఆదివారం విజయవాడలోని ఆయన నివాసంలో కలిసి మాట్లాడారు. పశ్చిమలోని బడుగు వర్గాల ప్రజల్లో గొప్ప కదలిక వచ్చిందని సుజనా చౌదరి విజయం నల్లేరు మీద నడకే అన్నారు.

ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ తాను గెలుపొందాక పశ్చిమ నియోజకవర్గంలోని పేదరికం పోగొట్ట డానికి ఒక ప్రణాళిక రూపొందిస్తాను అన్నారు. సుజనాని కలిసిన వారిలో బీజేపీ అధికార ప్రతినిధి మాదిగ దండోరా నాయకుడు,మాజీ చైర్మన్ ఎస్ సి కార్పొరేషన్

ఆర్.డి విల్సన్,మాల మహా సభ రాష్ట్ర అధ్యక్షులు మల్లెల వెంకటరావు, మాది రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగు వెంకటేశ్వరరావు,రెల్లి కుల సంఘం



జాతీయ అధ్యక్షులు భూపతి అప్పారావు, నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు కేవీ రామారావు,మాల మహానాడు జిల్లా నేత బండి బాల యోగి వడ్డెర సంఘం నాయకులు తులసీ రామ్, తదితరులు వున్నారు.కాగా ఇటీవల జరిగిన దళిత, గిరిజన, బహుజన సమ్మేళనం విజయ వంతం చేసి మద్దతుగా సభ జరిపిన కార్యక్రమ సమన్వయ కర్త ఆర్. డి.విల్సన్ ను ఆయన ప్రత్యేకం గా అభినందించారు.నియోజకవర్గం అభివృద్ధి కి కుల సంఘాల నేతల సలహాలు స్వీకరిస్తానన్నారు.

# విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడిన రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మహానాడు:

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆదివారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యార్థులతో సరదాగా ఫుట్‌బాల్ ఆడారు. హెచ్‌సీయూ ఎన్ఎస్‌యూఐ యూనిట్, ఎన్ఎస్



యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్, హెచ్‌సీయూ ఎన్ఎస్ యూఐ ఇన్‌చార్జ్ అజయ్ ఆధ్వర్యంలో మ్యాచ్ జరిగింది. మధ్యలో షూ పాడ్కైనా షూస్ లేకుండానే పాల్గొని ఉత్సాహ పరిచారు.

రేవంత్‌తో పాటు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, టీఎంఆర్ఐఈఎస్ ప్రెసిడెంట్ ఫహీం ఖురేషి, హెచ్‌సీయూ ఎన్ఎస్‌యూఐ యూనిట్, హెచ్‌సీయూ విద్యార్థులు మ్యాచ్‌లో పాల్గొన్నారు.



రేవంత్‌తో పాటు సీఎం సలహా దారుడు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు హర్కర్ వేణుగోపాల్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఎ.ఫహీం,టీ శాట్ సీఈవో వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు.






# ఈ శోకం ఇచ్చే సందేశం ఏమిటి?

## - కళ్లు తెరచి ఓటేయండి

ఈ అబ్బాయి ఎంత మందికి గుర్తు ఉన్నాడో నాకు తెలియదు,

కానీ నేను మాత్రం మర్చిపోలేను..

పేరు సదాశివరెడ్డి నాలుగు రోజుల్లో విదేశాలకు వెళ్లి కొత్త జీవితం ప్రారంభించడానికి సిద్ధపడిన యువ ఇంజినీర్,

2007లో ఆసియాలోనే అత్యంత నైపుణ్యంగల ఇంజనీర్ గా విదేశాల్లో మంచి ఉద్యోగం సాధించాడు, దురదృష్టవశాత్తు హైదరాబాద్ గోకుల్చాట్ వద్ద 2007లో ఉగ్రవాదులు చేసిన మారణ హోమం కారణంగా, మెదడులో ఇనుప ముక్కలు తగలడంతో ఇలా జీవచ్ఛంగా మారిపోయాడు,

అవలీలగా 5,6 భాషలు(జపనీస్ కూడా) మాట్లాడే వ్యక్తి. ఇప్పుడు కేవలం అమ్మా అనే మాట తప్ప ఇంకేం మాట్లాడలేకుండా అయిపోయాడు.

నేటికి 15 ఏళ్ళు అయిన ఆ ఉదంతం ఈ కుటుంబానికి తీరని శోకం మిగిల్చింది.

వృద్ధాప్యంలో ఆసరాగా ఉంటాడు అనుకున్న కొడుకు, ఇలా కళ్ళ ముందు బ్రతికి ఉన్న శవం లా తిరుగుతుంటే ఎలా ఉంటుందో ఊహించుకోండి?

ఓటు అలోచించి వెయ్యండి. దేశద్రోహ పార్టీలకు ఓటు వేసి జీవచ్ఛవాలలా బ్రతకకండి. అల్లూరి సీతారామరాజు, ఛత్రపతి శివాజీ మహరాజ్ వారసులుగా ధీరత్వంగా బ్రతకండి. మన హిందూ దేవాలయాలను రక్షించి అభివృద్ధి చేసి, ఎన్నో నూతన దేవాలయాలు ఇతర ఆధునిక అభివృద్ధి చేసే పార్టీకే విచక్షణా జ్ఞానంతో అమూల్యమైన ఓటు వేసి, మీ ఓటు హక్కు విలువని పెంచుకోండి.

- పి.సి.

# పాలనలో నరకయాతన

- రాజధాని రైతులకు రోజువారి కౌలు రూ.148
- ఇది కూడా సకాలంలో ఇవ్వకుండా జగన్ ప్రభుత్వం వేధింపులు
- గ్రామ వాలంటీర్లు, ఉపాధి కూలీల కన్నా తీసికట్టు
- భూములు ఇచ్చారనే కక్ష..అంతా వివక్ష

అమరావతి,మహానాడు

రాజధాని అమరావతి కోసం భూముల త్యాగం చేసిన రైతులకు ఎకరానికి ప్రభుత్వం ఇచ్చే వార్షిక కౌలు రోజుకు రూ.148. మాగాణి రైతులకు ఎకరానికి రోజుకు ఇచ్చే వార్షిక కౌలు 247. ఇవి కాకి లెక్కలు కాదు. అక్షరాల నిజం. ఈ చిన్న మొత్తాన్ని కూడా జగన్ ప్రభుత్వం సకాలంలో చెల్లించకుండా శాడిజం చూపుతోంది. ప్రతి ఏటా ఇదే రీతిలో త్యాగధనులైన రైతులను ఇబ్బంది పెడుతోంది. గత ఏడాది ఉగాదికి ఇవ్వాల్సిన కౌలు, ఈ ఏడాది ఉగాది దాటినా చెల్లించక పైచాచిక ఆనందం పొందుతోంది.

వైసీపీ ప్రభుత్వం నియమించుకున్న గ్రామ వాలంటీర్లకు ప్రభుత్వం చెల్లించే రోజువారి వేతనం రూ.167. ఇంతకంటే తక్కువగా రాజధానిలోని మెట్ట ప్రాంతంలో అర ఎకరం నుంచి ఎకరానికి రైతులకు ఇచ్చే వార్షిక కౌలు రోజుకు రూ.148.

రోజువారి ఉపాధి కూలీలకు ప్రభుత్వం ఇచ్చే కూలి రూ.272. ఇంతకంటే తక్కువగా జరీబు ప్రాంత రైతులకు ప్రభుత్వం చెల్లించే రోజువారి వార్షిక కౌలు రూ.247. ఇది వాస్తవం.

### దీనికీ సతాయింపు

రాజధానికి భూములు ఇచ్చారనే కక్షతోనే జగన్ ప్రభుత్వం ఈ చిన్న మొత్తం కౌలును కూడా సకాలంలో చెల్లించకుండా రైతులను సతాయిస్తోంది.రాజధాని అమరావతి కోసం 27 వేల మంది రైతుల నుంచి 33 ఎకరాలను ఆనాటి చంద్రబాబు నాయుడి ప్రభుత్వం సేకరించింది.

ఒప్పందం ప్రకారం .. మెట్ట ప్రాంతంలో ఎకరంలోపు ఉన్న రైతులకు ఏడాదికి రూ.30వేల చొప్పున, మాగాణి, జరీబు ప్రాంతంలో రూ.50వేల చొప్పున వార్షిక కౌలు చెల్లించాలి. ఈ మొత్తాన్ని ఏటా 10శాతం పెంచి 10ఏళ్ల పాటు చెల్లించేవిధంగా ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం ఇప్పటికే కౌలు చెల్లించే ప్రక్రియ ఎనిమిదేళ్లు పూర్తయింది.





మరో రెండేళ్ళ పాటే కౌలు చెల్లించాలి.

ఈ కౌలు ప్రక్రియ ముగింపు దశకు చేరుకున్నా రైతులకు ఇచ్చిన పావు శాతం భూమిలో ప్లాట్లను ప్రభుత్వం నేటివరకు అభివృద్ధి చేయలేదు. కౌలు కూడా సకాలంలో ఇవ్వడం లేదు. చంద్రబాబు ప్రభుత్వం రైతులకు సకాలంలో కౌలు ఇవ్వగా, 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం రైతులకు కౌలు సకాలంలో ఇవ్వకుండా సతాయిస్తోంది. కౌలు కోసం రైతులు పతియేటా విజయవాడలోని ధర్నాచౌక్లో ధర్నాలు చేస్తున్నా, విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయాన్ని రైతులు ముట్టడిస్తున్నా,అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందించడం లేదు.

దీంతో రైతులు ప్రతిఏటా ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి న్యాయ దేవతను ఆశ్రయించాల్సి వస్తోంది. కోర్టు తీర్పు ప్రకారం గత్యంతరం లేని స్థితిలో ప్రభుత్వం ప్రతి ఏటా రైతులకు కౌలు చెల్లించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రతి ఏటా మే 31వ తేదీ లోపు రైతులకు ప్రభుత్వం కౌలు చెల్లించాల్సి ఉండగా, గత ఏడాదితో పాటు ఈ ఏడాది కూడా అదే ధోరణిలో నేటికే కౌలు చెల్లించనేలేదు.

### ఉపాధి కోల్పోయి, కౌలు రాక అవస్థలు

రాజధాని ప్రాంతంలో అర ఎకరం, ఎకరం భూమి ఉన్న రైతులు ఆకుకూరలు, కూరగాయలు పండించి వాటిని స్వయంగా విక్రయిస్తూ, ఏడాదికి రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకు ఆదాయం పొందేవారు.రాజధాని అమరావతికి భూములు ఇవ్వడంతో స్వయం ఉపాధి కోల్పోయారు. ప్రభుత్వం కూడా సకాలంలో కౌలు చెల్లించనందున పూర్తిగా ఢీలాపడ్డారు.కుటుంబ పోషణ ,పిల్లల చదువులు, వైద్య ఖర్చుల కోసం నానా అగచాట్లు పడుతున్నారు. ఇప్పటివరకు అన్నం పెట్టిన రైతులు చేయి చాచలేక మనోవేదన అనుభవిస్తున్నారు.

### అమరావతిని మాస్టర్ ప్లాన్ ను నాశనం చేసే కుట్ర

అమరావతి సమగ్ర ప్రణాళికలో భాగంగా పేదల కోసం చంద్రబాబు R-3 జోన్‌లో 1675 ఎకరాలను కేటాయించింది. అయితే అమరావతిని మాస్టర్ ప్లాన్ ని నాశనం చేసి స్లమ్‌గా మార్చడానికి పరిశ్రమల కోసం నిర్దేశించిన R-5 జోన్‌లో 1402 ఎకరాలను పేదల ఇళ్ల స్థలాల కోసం జగన్ ప్రభుత్వం కేటాయించింది. రాజధానితో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన 50 వేల మంది పేదలకు ప్రభుత్వం సెంటు భూములను పంపిణీ చేసింది.తీర్పు కోర్టులో పెండింగ్ లో ఉండగానే, తాడేపల్లి ఇంటి నుంచి 10కిలోమీటర్ల దూరానికి జగన్ హెలికాప్టర్‌లో వచ్చి ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి రైతులను అవమానించాడు.

### కౌలులో 20 శాతం న్యాయ పోరాటానికే..

చంద్రబాబుపై నమ్మకంతో రైతులు ఎన్ని వేల ఎకరాలు ఇచ్చారనే అక్కసుతోనే జగన్ ప్రభుత్వం రైతులపై కక్ష సాధిస్తోంది. రాష్ట్రానికి మూడు రాజధానులని ప్రకటించింది. విశాఖ నుంచి పాలన చేస్తామని తరచూ ప్రకటిస్తోంది.

భూములు ఇచ్చి సర్వం కోల్పోయామని,అమరావతి రాజధాని కొనసాగించాలని రైతులు తుళ్లూరు, మందడం, దొండపాడు, వెంకటపాలెంఉద్దండరాయునిపాలెం, నెక్కల్లు, అనంతవరం, తాడికొండ తదితర ప్రాంతాల్లో రైతులు చేస్తున్న అమరావతి ధర్మ పోరాట మహా ధర్నాలు 1800 రోజులకు సమీపిస్తున్నాయి. అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు.

R-5 జోన్‌లో చట్ట సవరణ చేయొద్దని, చీకటి జీవో 1/23ని రద్దు చేయాలని, తాము ఇచ్చిన భూములను సద్వినియోగం చేసుకుని అమరావతిలోనే రాజధాని కొనసాగించాలని రైతులు న్యాయ పోరాటం చేస్తున్నారు. దీని కోసం రైతులు తమకు వస్తున్న ఎకరం కౌలులో 20% డబ్బును లాయర్ల ఫీజులకే చెల్లించాల్సి వస్తోంది. న్యాయ పోరాటం చేస్తున్న రైతులకు వ్యతిరేకంగా ప్రభుత్వం కేసులు వేస్తుండగా, రైతులు తమ కౌలు డబ్బులతోనే ప్రభుత్వం పోరాడాల్సిన దుస్థితి ఏర్పడింది. రైతులను ప్రభుత్వం గద్దలా రోజూ పొడుచుకు తింటోంది. నెలకో కొత్త జీవో తెస్తూ రైతుల పుండు మీద కారం చల్లుతోంది. కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ అరాచక వైసీపీ ప్రభుత్వంపై రైతులు విజయం సాధించాలని కోరుకుందాం.. అమరావతి నిలబడాలని దేవుడిని వే డుకుందాం.

- కలారి నరసింహారావు

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 13, మే 2024



## ఓటర్ల చేతుల్లో రాష్ట్ర భవిష్యత్..!

- ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి
- ఎండకు వానకు భయపడకూడదని విన్నపం
- 90శాతం పోలింగ్ దాటేలా ఓటర్లు తమ పవిత్రమైన ఓటును వినియోగించుకోవాలి
- ఉదయం 7 గంటల నుండి 11 గంటల్లోపు అధిక శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలి
- ఎన్నికల కమిషన్ ఓటర్లకు మౌళిక సదుపాయాలు కల్పించాలి, అవసరమైన వారికి సహాయకులను ఏర్పాటు చేయాలి
- అంతర్జాతీయ తల్లుల దినోత్సవం సందర్భంగా మన రాష్ట్రంలో ఓ తల్లి ఆక్రందన, ఆవేదన, ఆత్మఘోష రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలి
- బాపట్లలో దళితున్ని కొట్టిన కోన వెంకట్, ఎస్పై జనార్ధన్‌ను వెంటనే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలి

**మంగళగిరి,మహానాడు:**

రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో.. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోని దుర్మార్గాన్ని తరిమికొట్టి రాష్ట్ర భవిష్యత్ లో భాగస్వామ్యం కావాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య విజ్ఞప్తి చేశారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడారు.

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్ ఓటర్ల చేతుల్లో ఉంది.. ఎండకు వానకు భయపడకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి. గత ఎన్నికల్లో పట్టణ ప్రాంతాలు హైదరాబాద్, బెంగుళూరులాంటి సిటీల్లో 40% పోలింగ్ మాత్రమే నమోదు ఐయింది. మన రాష్ట్రంలో పరిస్థితుల దృష్ట్యా పట్టణ, పల్లె ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకోని రాష్ట్ర ఉన్నతికి సహకరించాలి. 90శాతం పోలింగ్ దాటేలా ఓటర్లు తమ పవిత్రమైన ఓటును వినియోగించుకోవాలి. ఉదయం 7 గంటల నుండి 11 గంటల్లోపు అధిక శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలి.

దుర్మార్గపు ఆలోచనలు, దొంగ ఫోటోలతో మోసం చేస్తారు కొంత మంది.. మోసపోకండి. ఓటును హక్కుగా భావించండి. మీ హక్కును ఓటుగా బూత్ లో వేయండి. ఇంకు పూసినా.. ఇంకేది చేసినా పోలింగ్ బూత్ కు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోండి. ఇంకు రాసినంతమాత్రాన ఓటు హక్కు హరించలేరు. నీవు వెళ్లేటప్పటికే మీ ఓటును ఎవరైనా వేస్తే ఛాలెంజ్ ఓటు అడిగి తీసుకుని మీ ఓటు హక్కును వినియోగించుకోండి. అప్పటికే మీ ఓటును ఎవరైనా వేశారని అధికారి చెబితే మీరు టెండర్ ఓటు హక్కును కూడా వినియోగించుకోవచ్చు.

ఓటు వేయకుండా అపవిత్రం చేయకండి... దుర్మార్గుల చేతికి మీ ఓటును వెళ్లనివ్వకండి. ఎన్నికల కమిషన్ ఓటర్లకు మౌళిక సదుపాయాలు కల్పించాలి. అవసరమైన వారికి సహాయకులను ఏర్పాటు చేయాలి. వర్షం పడితే ఓటర్లు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలి. దివ్యాంగులకు వీల్ చైర్లు ఏర్పాటు చేయాలి. ఓటు వేసేటప్పుడు పోలింగ్ అధికారుల సహాయం తీసుకునే ముందు తగు జాగ్రత్తలు ఓటర్లు తీసుకోవాలి.

నేడు అంతర్జాతీయ తల్లుల దినోత్సవం సందర్భంగా మన రాష్ట్రంలో ఓ తల్లి ఆక్రందన, ఆవేదన, ఆత్మఘోష రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలి. బాపట్లలో దళితున్ని కొట్టిన కోన వెంకట్, ఎస్పై జనార్ధన్ ను వెంటనే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో ఓట్లను ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టాలి. దుర్మార్గాన్ని అరికట్టాలి. పోలింగ్ శాతం పెంచాలని వర్లరామయ్య విజ్ఞప్తి చేశారు.

## చావో....రేవో ..తాడో ...పేడో

ఆంధ్ర సోదరా ...
దీక్ష బూని కదలిరా ...

పుట్టబో యీా ....పుట్ట బో ము ..
బ్రతుక బోయీా...బ్రతుక బో మూ ..
చావ బోయీా ....చావ బోమూ ..,

ఈ పొ ద్ది ది యా ...రేపు తదియ
నరుని ప్రాణ మో యీా ...,

ఎక్కడ వున్నా ...
ఏ మూల వున్నా ...
ఏ రాష్ట్రాన వున్నా ..
ఏ దేశాన వున్నా ...,

విమానమెక్కినా ..
రైలెక్కినా ...
కారులోనైనా ...



నీటి మీద ....గాలి బుడగా
న రా శరీర మ్ము...., !

వుంటే. .. వుంటాం ..
పోతే ...పోతాం ,

ఆడో .... మనమో ..
మనమో.... ఆడో ,

చావో....రేవో ..
తాడో ...పేడో .,

దెబ్బకు ...దెబ్బ ..
రక్తానికి ...రక్తం .
ప్రాణానికి ...ప్రాణం...,
ఇద్దాం. .ఇద్దాం .!

సై కి లెక్కినా ...
కాలి నడక నైనా ...,

రండి ..
.రా రండి ..
కదలి రండి...!

టిడీపీ, జనసేనలకు
రెండు చేతులతో ఓట్లేసి
ఆంధ్రప్రదేశ్‌ను
చీకటి నుంచి
వెలుగులోకి తెచ్చి ..
ఆంధ్ర జాతినీ రక్షించండి ..!
జాగ్రత్తండి ..... జాగ్రత్త ..!!!

**- జి.వి.రామ్ ప్రసాద్**
**విజయవాడ**

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అంతా ఫేక్

- ఓడిపోతున్నామనే భయంతో దుష్ప్రచారాలు చేస్తున్న వైసీపీ సోషల్ మీడియా
- ఎన్నికల్లో లబ్ది పొందాలనే దుర్మార్గపు ఆలోచనలో వైసీపీ ఉంది
- జగన్ రెడ్డి కనుసన్నల్లో సజ్జల భార్గవ్ రెడ్డి నేతృత్వంలో ఫేక్ వీడియోలు, ఆడియోలు, వార్తలు ప్రచారాలు జరుగుతున్నాయి
- తప్పుడు ప్రచారాలు చేస్తున్న సజ్జల భార్గవ్ రెడ్డిపై క్రిమనల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి
- మాజీ మంత్రి దేవినేని ఉమా

**మంగళగిరి,మహానాడు:**

ఓడిపోతున్నామనే భయంతో జగన్ రెడ్డి, సజ్జల భార్గవ్ రెడ్డి, అతని గ్యాంగ్ మొత్తం దుష్ప్రచారాలు చేస్తున్నాయని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. చంద్రబాబు, ఈనాడు, టీవీ5లపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను దేవినేని ఉమా ఖండించారు.

ఆదివారం మంగళగిరి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న దేవినేని ఉమా మాట్లాడుతూ "ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికి కూడా యథేచ్ఛగా వైసీపీ తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోలేదు. నిన్న సాయంత్రం నుంచి సైలెంట్ పిరియడ్ అమల్లోకి వచ్చినప్పటికీ చంద్రబాబు, ఈనాడు, టీవీ5 అనేక సంస్థలపై వైసీపీ దుష్ప్రచారాలు చేస్తుంది. వీడియోలను వక్రీకరించి, తప్పుడు ప్రచారాలను వైసీపీ అధికారిక ఎక్స్(ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేశారు. జగన్ రెడ్డి, వైసీపీ ఓటమి అంచున ఉండి ఎంత భయపడుతున్నారో అర్థమవుతోంది.

ఫేక్ ప్రచారాల మీదే ఆధారపడిన ఫేక్ పార్టీ వైసీపీ. ఫేక్ బ్రతుకు బ్రతుకుతున్న ఫేక్ సీఎం జగన్ మోహన్ రెడ్డి. వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలు, వీడియోలు, ఆడియోలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. ఫోర్జరీ లెటర్ హెడ్స్‌తో కూడా వైసీపీ దుష్ప్రచారాలకు పాల్పడుతుంది. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల రిజర్వేషన్లు రద్దు చేస్తామని చంద్రబాబు చెప్పినట్లు సజ్జల భార్గవ్ రెడ్డి మార్ఫింగ్ వీడియోలు తయారు చేశాడు. అచ్చెన్నాయుడు పేరు మీద ఎన్నో ఫేక్ లెటర్లు పెట్టారు. వైసీపీ



ఫేక్ బ్రతుకులపై ఎన్నో ఫిర్యాదు ఇచ్చాం.

2019 ఎన్నికలకు ముందు ఈ ఫేక్ సంఘానికి విజయసాయిరెడ్డి ఉండేవాడు. ఆ దరిద్రమార్గంలోనే సజ్జల భార్గవ్ రెడ్డి నడుస్తున్నాడు. వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న దుష్ప్రచారాలను తెలుగుదేశం పార్టీ ఖండిస్తుంది. తక్షణమే ఈ దుష్ప్రచారాలను ఆపేయాలని రాష్ట్ర ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాను కోరాం. రిజర్వేషన్లు, పథకాలు, అమరావతి తదితర అంశాలపై చంద్రబాబు అనని మాటలను అన్నట్లుగా చిత్రీకరించి, వారికి కావల్సిన విధంగా మార్ఫింగ్‌లు చేసుకొని ఫేక్ ప్రచారాలను వైసీపీ ప్రచారం చేస్తుంది. జగన్ రెడ్డి దిగజారి వ్యవహరించారు.

ఎన్నికల ప్రచారంలో నోటికొచ్చిన అసత్యాలు చెప్పి ప్రజలను మభ్య పెట్టాలని చూశాడు. ఓడిపోతున్నామనే భయంతో వైసీపీ ఫేక్ ముఠా అలెర్ట్ అయ్యి దుర్మార్గానికి పాల్పడుతున్నారు. మొన్న ఉద్యోగస్తుల ఓటింగ్ చూసాక కూడా ఉద్యోగులు వైసీపీ తరఫునే ఉన్నట్లు తప్పుడు వార్తలను ప్రచారం చేస్తుంది వైసీపీ సోషల్ మీడియా. ఎన్నికల్లో లబ్ధీ పొందాలనే దుర్మార్గపు ఆలోచనలో జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఈ దుష్ప్ర చారాలన్నీ జగన్‌రెడ్డి కనుసన్నల్లో వైసీపీ ప్రధాన కార్యాలయం నుంచి వస్తున్నాయి.

ఓటర్లను మభ్య పెట్టేందుకు హైదరాబాద్ లోటస్ పాండ్ దగ్గర ఒక భవనంలో నుంచి సజ్జల భార్గవ్ రెడ్డి నేతృత్వంలో ఒక టీమ్ ఫేక్ వీడియోలు, ఆడియోలు తయారుచేస్తున్నారు. ఇటువంటి దుష్ప్రచారాలు వైసీపీ చేస్తున్నందుకు గాను వైసీపీ సోషల్ మీడియా హెడ్ సజ్జల భార్గవ్ రెడ్డి, ఫేక్ వీడియోలు తయారు చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి" అని దేవినేని ఉమా డిమాండ్ చేశారు.

## ఇంత దిగజారిపోవాలా జగన్?

- అక్కచెల్లెమ్మలంటూనే అనుచిత వ్యాఖ్యలా?
- మిమ్మల్ని మించిన సైకోలెవరుంటారు?
- నిన్ను చూసి చెల్లెళ్లే భయపడుతున్నారని తెలీదా?
- పిఠాపురంలో జగన్ వాఖ్యలపై తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య ధ్వజం

**మంగళగిరి,మహానాడు:**

ఎన్నికలలో ఓటమి కళ్లముందు కనిపిస్తుండటంతో.. భయాందోళనకు గురవుతున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నైతిక విలువలను గాలికి వదిలేసి విపక్షాలపై దిగజారుడు దూషణలకు దిగుతున్నాడు. శనివారంనాటి పరిణామాల్లో పిఠాపురం ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన సీఎం జగన్, విపక్ష శిబిరంలోని జనసేన అగ్రనేత, పిఠాపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి పవన్ కల్యాణ్‌పై వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సిగ్గుచేటు.

అదే సమయంలో రాష్ట్ర మహిళల శీలాన్ని శంకించేలా బహిరంగ వేదికలపై ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం జగన్ నైతికంగా ఎంత దిగజారిపోయాడో అర్థం చేసుకోదగ్గదే. 'పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితాన్ని పదేపదే ప్రస్తావించడం ద్వారా ఆయన ఆత్మ స్థయిర్యాన్ని దెబ్బ తీయాలన్న కుట్రతో జగన్ చేస్తున్న వ్యాఖ్యలు.. ముఖ్యమంత్రి పీఠానికే అవమానకరం. జగన్ తన సహజ నేర స్వభావాన్ని పదేపదే బయటపెట్టుకుంటూ.. ప్రత్యర్థిని దూషించడానికి



అక్కచెల్లెమ్మల సౌశీల్యంపైనా అనుచిత వ్యాఖ్యలకు దిగడం ముఖ్యమంత్రి హోదాను అగౌరవపర్చడమే.

ముఖ్యమంత్రిస్థాయికి తాను తగనని అనేక సందర్భాల్లో బయటపెట్టుకుంటున్న జగన్ –చట్టబద్ధంగా సాగిన పవన్ వైవాహిక జీవితంపై చెత్త వ్యాఖ్యలు చేయడాన్ని రాష్ట్ర ప్రజలు ఈసడిరచుకుంటున్నారు. అసలు మహిళలను అవమానించే హక్కు ముఖ్యమంత్రికి ఎవరిచ్చారన్నదే ప్రశ్న. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి మహిళలను కించపర్చేలా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించాలి. నిబంధనల మేరకు ముఖ్యమంత్రి జగన్‌పై చర్య తీసుకుని.. రాష్ట్ర మహిళను గౌరవించాలి.

## ఓటింగ్ సరళి విపరీతంగా పెరిగే అవకాశం!

- విదేశాల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన ఓటర్లు!

**మంగళగిరి,మహానాడు:**

మొత్తానికి ఈ ఎన్నికల్లో ఓటింగ్ సరళి మాత్రం అనూహ్యంగా పెరిగే అవకాశం కనిస్తుంది. ఎన్ఆర్ఐలు లక్షలు ఖర్చు పెట్టుకుని కేవలం ఓటు హక్కు వినియోగించుకోవ



డానికి వస్తున్నారు! ఎక్కువ మంది యువ జంటలు కనిపిస్తున్నారు, సహజంగా డిమాండ్ వున్నప్పుడు ఫ్లైట్ రేట్లు అమాంతంగా పెంచేస్తుంటారు! అయినా ఎవ్వరూ వెనకడుగు వేయలేదు! ఉత్సాహంగా ఓటు కోసం వస్తున్నారు! చాలా సంతోషం వేసింది!

తెలంగాణ ప్రవాసుల కన్నా ఆంధ్రప్రదేశ్ వాళ్లే ఎక్కువగా రావడం విశేషం! అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటమే కారణం! రాష్ట్ర భవిష్యత్, రాష్ట్ర అభివృద్ధి కోసమే ఖర్చుకు వెనకాడకుండా కసిగా వచ్చినట్లు చాలా మంది చెప్పారు. ఏ ఒక్కరో కాకుండా కుటుంబ సభ్యులతో కలసి రావడం మరో విశేషం! నిజంగా అభినందనీయం! ఇక్కడే ఇండియా లో ముఖ్యంగా స్థానికంగా ఉండి సెలవు రోజు ఏదొక టూర్ కు వెళ్ళేవారి కన్నా వీళ్ళు నయం! వీళ్ళను స్ఫూర్తిగా తీసుకుని అందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి! ఒక బాధ్యతగా భావించి మేలు చేసే నాయకులను ఎన్నుకోవాలి! ఈ లెక్కన చూస్తే ఓటు సరళి విపరీతంగా పెరిగే అవకాశం కనిపిస్తోంది!

**-రవికుమార్**

జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 13, మే 2024

## ఐదుగురు సీఐలపై
# ఈసీ బదిలీ వేటు

తిరుపతి,మహానాడు: చాలాకాలంగా తిరుపతి, తిరుమలలో పనిచేస్తున్న ఐదుగురు సీఐలపై బదిలీ వేటు వేస్తూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది. తిరుమలలో పనిచేస్తున్న సీఐ జగన్మోహన్‌రెడ్డి చాలా కాలంగా పోలీసు అధికారులు, వైసీపీకి మధ్యవర్తిగా పనిచేస్తూ చక్రం తిప్పారు. ఆయనతో పాటు గతంలో శ్రీకాళహస్తిలో వివాదాస్పదంగా వ్యవహరించి ప్రస్తుతం తిరుప తిలో పనిచేస్తున్న సీఐ అంజూయాదవ్, మంత్రి పెద్దిరెడ్డి మనిషిగా చలామణి అయిన సీఐ అమర్నాథ్‌రెడ్డి, తిరుపతి సైబర్ క్రైమ్ సీఐ వినోద్, కమాండ్ కంట్రోల్ రూమ్ సీఐ శ్రీని వాసులును బదిలీ చేస్తూ




గత అర్ధరాత్రి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. తక్షణం అనంతపురం డీఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని సూచించింది. వారంతా అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని టీడీపీ చేసిన ఫిర్యాదుపై ఈ చర్యలు చేపట్టింది.

# బాబు-వైఎస్ మధ్య తేడా అదే!

ఇద్దరు కాంటెంపరరీ పొలిటికల్ పర్సన్స్ మధ్య తేడా ఇలా ఉంటుంది

**ఒకరు -**
**నారా చంద్రబాబు నాయుడు**

కియా తెచ్చాడు.....పని చేస్తుంది
అశోక్ లైలాండ్ తెచ్చాడు ....పని చేస్తుంది
అపోలో టైర్ తెచ్చాడు ..పని చేస్తుంది
ఏషియన్ పెయింట్స్ తెచ్చాడు ..పని చేస్తుంది
హీరో హొండా తెచ్చాడు ..పని చేస్తుంది
ఆటోమొబైల్ కంపెనీ అంటే ఆషామాషీ కాదు ... 50 ఏళ్ళ చరిత్ర లో తెలంగాణ లోనే లేవు ఇంత పెద్ద ఆటోమొబైల్ కంపెనీలు ...రాలేదు
సెల్ ఫోన్ ల తయారీ కంపెనీలు తెచ్చారు పని చేస్తున్నాయి
మెడ్ టెక్ జోన్ తెచ్చాడు. వైద్య పరికరాల తయారీ జరుగుతోంది
అమరావతి VIT SRM యూనివర్సిటీ .... భూమి ఇచ్చారు. తరగతులు మొదలుపెట్టారు

**రెండవ వ్యక్తి**
**-వైఎస్ఆర్**

బ్రాహ్మణీ స్టీల్ ప్లాంట్ భూమి ఇచ్చారు ... కంపెనీ రాలేదు
వాన్ పిక్ కి భూమి ఇచ్చారు కంపెనీ రాలేదు
వోక్స్ వాగన్ కి డబ్బులు ఇచ్చారు.. కంపెనీ ..... రాలేదు.
లేపాక్షిబినాలెడ్జ్‌బిహబ్ 8 వేల ఎకరాల భూముల దోచి పెట్టారు 8 ఉద్యోగాలుకూడా రాలేదు.
వాన్ పిక్‌బిపోర్ట్ 44 వేల ఎకరాల భూములు దోచిపెట్టారు.



4 ఉద్యోగాలు కూడా రాలేదు.

ఒకరి వలన..
పర్మనెంట్ ఉపాథి ..... సమాజం అభివృద్ధి.

అన్ని రంగాల్లో కొనుగోలు శక్తి ఆరోగ్యం ,ఆహారం అభివృద్ధి హైదరాబాద్ లాగా..

ఇంకొకరి వలన తాత్కాలిక ఉపశమనం లబ్ది... సోమరితనం ఆవహిస్తుంది.

కమిట్ మెంట్ ఎవరిది?
జనం ఎవరిని నమ్మాలి?

కానీ జనం ఎవరిని నమ్మారు.....?
వీళ్ళనే అంటారు కళ్ళు ఉన్న కబోదులు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈ కబోదుల బెడద ఎక్కువ అయింది.

ఇప్పుడు కూడా అంతే. అమరావతి కట్టి సాఫ్ట్వేర్ కంపెనీలు తెచ్చి. లక్షలు లక్షలు జీతాలు వచ్చే ఉద్యోగాలు చేస్తానంటున్న చంద్రబాబు ను నమ్మకుండా , ఎంబీఏ ఎంసీఏ లో చేసిన యువతను మూటలు మూసుకొని పని ఇచ్చే వాడిని గెలిపించి నెత్తిన పెట్టుకున్నారు. ఇంకా అలాంటి మూటలు మోయించే వాడినే నమ్ముకుంటే, మిమ్మల్ని ఎవరూ బాగు చేయలేరు.

- చైతన్య



| స్కీం | వైసీపీ ఇచ్చే ఏడాది లబ్ది | టిడిపి ఇచ్చే ఏడాది లబ్ది |
|---|---|---|
| రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| కౌలు రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| వృద్ధాప్య పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 4000/- (2024 జూన్ నుంచే) |
| దివ్యంగుల పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 6000/- (2024 జూన్ నుంచే) |
| పిల్లలు బడికి వెళ్తే (ఇద్దరు పిల్లలు) | అమ్మఒడి - రూ.17,000/- | తల్లికి వందనం - రూ.30,000/- |
| మహిళలకు | చేయూత - రూ.16,500 /- (45-60 ఏళ్ళ మధ్య) | మహాశక్తి - రూ.18,000/- (18-60 ఏళ్ళ మధ్య) |
| ఆర్టీసీ ప్రయాణం | లేవు | మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం |
| గ్యాస్ సిలిండర్లు | లేవు | దీపం - 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం |
| ఇళ్లు | ఒక్క ఇల్లు కట్టలేదు | 40 లక్షల ఇళ్ళ నిర్మాణం |
| పెళ్లి కానుకలు | రూ.50,000 /- | రూ. 1,00,000/- |
| వాలంటీర్ల జీతాలు | రూ.5,000 /- | రూ. 10,000/- |
| అన్న క్యాంటీన్లు | లేవు | రూ.15 కే మూడు పూటలా భోజనం |
| డీఎస్సీ | లేవు | మొదటి సంతకం డీఎస్సీ పైనే |

జనం గుండె చప్పుడు

# మహానాడు

6

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 13, మే 2024

# చెరగని సిరాపై తప్పుడు ప్రచారం

- అది ప్రభుత్వమే తయారుచేస్తుంది..బయట లభించదు
- ఇతర సిరాలతో ఓటర్ల వేళ్లపై మార్కు చేస్తే కఠిన చర్యలు
- రాష్ట్ర ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనా




**అమరావతి:**
చెరగని సిరా ద్వారా ఓటర్ల వేళ్లపై వారి ఇంటి వద్దే మార్కు చేస్తూ ఓటుహక్కును వినియోగించుకోకుండా చూడాలని రాష్ట్రంలో కుట్ర జరుగుతున్నదంటూ సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాన్ని రాష్ట్ర ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనా ఖండిరచారు. చెరగని సిరా ప్రభుత్వం మాత్రమే తయారు చేస్తుందని, ఈ సిరా భారత ఎన్నికల సంఘం వద్ద మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. ఇతరులు మరెవరికీ ఇది అందుబాటులో ఉండదని స్పష్టం చేశారు. ఇది తప్పుడు ప్రచారం మాత్రమేనని ఖండిరచారు. ఎవరైనా ఇతర సిరాల ద్వారా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# వైసీపీ ప్రభుత్వ స్కీములన్నీ స్కాములే

- ఒక్క రేషన్‌లోనే రూ.20 వేల కోట్లు దోచుకున్నారు
- గూడూరులో రూ.6.6 కోట్లకు లెక్కలు చెప్పాలి
- తెదేపా రాష్ట్ర కార్యదర్శి కనుమూరి హరిశ్చంద్రారెడ్డి

**గూడూరు, మహానాడు:**
వైసీపీ ప్రభుత్వంలో స్కీములన్నీ స్కాములేనని గూడూరు పట్టణానికి చెందిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరు హరిశ్చంద్రారెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గూడూరు లోని తూర్పు వీధిలో ఆయన స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో స్కీములన్నీ స్కాములేనని, ఒక్క రేషన్ అక్రమ ఎగుమతితో రూ.15 వేల కోట్ల నుంచి రూ.20 వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు.

జగన్ మే 14 నుంచి జూన్ ఒకటి వరకు యూరప్ పర్యటనకు అనుమతి కోరారని, రాష్ట్ర ప్రజలను తీసుకెళ్లాలని సూచించారు. గూడూరులో భూగర్భ పైపులైను అని రోడ్లను ధ్వంసం చేశారన్నారు. గూడూరు పట్టణంలోని 33 వార్డులకు కేటాయించిన 6.6 కోట్లతో ఏ అభివృద్ధి పనులు చేపట్టారో చెప్పాలని కోరారు.

గూడూరుకు రింగు రోడ్డు వేస్తామని చెబుతున్నారని, ఎలా వేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. గూడూరులో పాశిం సునీల్ కుమార్ విజయం ఖాయమని స్పష్టం చేశారు.

# మాఫియా కాకాణి కావాలా? అభివృద్ధి చేసే సోమిరెడ్డి కావాలా?

- ఓడిపోయినా మంచి పనులు చేయడం తప్పా?
- ఒక నీచుడి చేతిలో ఓడినందుకు బాధగా ఉంది
- గొంతులో ప్రాణం తప్ప ఏమీ లేదు...
- ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వండి
- సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



**సర్వేపల్లి, మహానాడు:**
నా గొంతులో ప్రాణం తప్ప ఏమీ లేదు. వరుస ఓటములతో అలసిపోయాను. సర్వేపల్లి నియోజకవర్గ చరిత్రలో నిలిచేపోయే అభివృద్ధి పనులు చేశాను. రాజకీయ భిక్ష పెట్టిన పొదలకూరు మండలానికి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేసిన పని ఒక్కటి లేకపోగా ఐదేళ్లుగా వేల కోట్ల ప్రకృతి సంపదను కొల్లగొట్టేశాడు. సాగు, తాగునీటి ప్రాజెక్టులను బీడు పెట్టా డు. పేదల ఆకలి తీర్చే అన్నం క్యాంటీన్ మూసేశాడు. ఇద్దరి మధ్య తేడాను గమనించి రేపు ఓటు విషయంలో నిర్ణయం తీసుకోండి. ఈ ఒక్కసారి ఓటు వేసి సర్వేపల్లి ఎమ్మెల్యే గా ఆశీర్వదించాలని సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోరారు. పొదలకూరు బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

**అత్యంత నీచుడి చేతిలో ఓడినందుకు బాధగా ఉంది...**

తెలుగుదేశం పార్టీ కూటమి కార్యక్రమాలకు పోటెత్తుతున్న జన సమూహంతో తోడేరు రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. రెండు నెలలుగా వేదాయపాళెం కార్యాలయంలో పండగలా జరిగిన చేరికలతోనే కాకాణి ఓటమి ఖాయమైంది. రాజకీయ జీవితంలో చేసిన ఒక్క మంచి పనిని కూడా ప్రచారంలో చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నాడు. మొదటి నుంచి ఆయనకు తెలిసింది ఒక్కటే నోటికొచ్చినట్టు నన్ను బూతులు తిట్టడం, నా తల్లిదం డ్రులను కూడా దూషించడం, దోచుకోవడం.. దాచు కోవడం. పొదలకూరు మండలంలో ఆయన చేసిన పని ఒక్కటి కూడా లేదు.. ఓటు అడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. అత్యంత నీచ చరిత్ర కలిగిన వ్యక్తి చేతిలో రెండుసార్లు ఓడి పోయినందుకు చాలా బాధపడుతున్నాను. ఆర్యవైశ్యులు ఒకరి జోలికిపోరు. అటువంటి ఆర్యవైశ్యుల్లో 19 మందిని జైలులో పెట్టిన కిరాతకుడు కాకాణి అని ధ్వజమెత్తారు.

**దళిత యువకుడి ప్రాణాలు తీశారు...**

వెంకటాచలం మండలంలో ఇద్దరు ముస్లిం యువకులు ఎస్సై కరీముల్లా చేతిలో ప్రాణా లు కోల్పోయారు. ఒక గిరిజనుడు మతిస్థిమితం కోల్పోయాడు. ఆ ఎస్సైపై చర్యలు తీసుకోవాల్సింది పోయి పొదలకూరుకు తీసుకొచ్చాడు. ఆ ఎస్సై చేతిలో దళిత సోదరుడు ఉదయగిరి నారాయణ లాకప్ డెత్‌కు గురయ్యాడు. ఎస్సైపై చర్యలు తీసుకోకుండా నారాయణది ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు సహకరించాడు. జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసి నారాయణ కుటుంబానికి అండగా నిలిచాం. చట్ట ప్రకారం దక్కాల్సిన ప్రయోజనాలను కల్పించాం. స్వాతంత్ర్యం వచ్చాక సర్వేపల్లి చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా నేరాలు-ఘోరాలు ఈ ఐదేళ్లలో కాకాణి ఆధ్వర్యంలో జరిగాయి.

**భూ కబ్జాల కాకాణి..**

వరదాపురంమైన్‌లో వందల కోట్ల విలువైన క్వార్ట్జ కొల్లగొట్టేశాడు. అక్రమ మైనింగ్‌కు వ్యతిరేకంగా సత్యాగ్రహం చేసిన నా పైకి హిజ్రాలను ఉసిగొల్పాడు.

పొదలకూరు మండ లాన్ని భూదందాలకు అడ్డాగా మార్చాడు. కోట్లాది రూపాయలతో కట్టించిన కరోనా ప్యాల టస్ తనది కాదని కాకాణి చెప్పగలడా అని ప్రశ్నించారు. రామదాసు కండ్రిగలో పేదల భూములను అల్లుడికి దారాదత్తం చేశాడు. కాకాణి అక్రమ మద్యం దందా పుణ్యా న ఈ రోజు 16 మంది జైలులో ఉన్నారు. నా కారణంగా ఎన్నడూ ఎవరూ జైలుకెళ్లిన చరిత్ర లేదు. 2009లో ఆదాల ప్రభాకర్ రెడ్డి గెలిచినా కాకాణే పెత్తనం చేశాడు. కానీ చీకిరి పుల్లంత పనిచేశాడా? 2014, 2019లో వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలి పించి మంత్రిని చేశారు. అయినా పొదలకూరు మండలానికి ఒరిగింది శూన్యం.

**ఓడినా అభివృద్ధి చేయడం తప్పా?**

2014లో నేను ఓడినా చంద్రబాబు ఆశీస్సులతో ఎమ్మెల్సీ అయి మంత్రిగా బాధ్యతలు చేపట్టా. రూ.2కే 20 లీటర్ల మినరల్ వాటర్ అందించేందుకు వాటర్ ప్లాంటు నిర్మించ డం నేను చేసిన తప్పా. పాడుబడిన ఆసుపత్రిని పగలగొట్టించి రూ.3.80 కోట్లతో కొత్త బిల్డింగ్ కట్టించడం నేరమా? కండలేరు ఎడమకాలువకు రూ.62 కోట్లతో లిఫ్ట్ ఏర్పాటు చేయించి రైతులు ఎప్పుడు కోరితే అప్పుడు సాగు నీరందించడం, నాన్ డెల్టాను డెల్టాగా మార్చడం తప్పా? సోమశిల దక్షిణ కాలువను తిరుపతినాయుడుపల్లి వద్ద సైఫన్ నుంచి వంక దాటించడం, రూ.7 కోట్లతో పెండిరగ్ పనులు చేపట్టడం తప్పా? ఐటీఐ భవనాలు, అగ్రికల్చర్ పాలిటెక్నిక్‌లో భవనాల నిర్మాణానికి రూ.6 కోట్లకు పైగా నిధులు తెచ్చాను.

నిమ్మ మార్కెట్‌లో 24 కొట్లు కట్టించాను. మార్కెట్ ఆవరణంతా సిమెంట్ రోడ్లు వేయించాను. ఏఐఐబీ నిధులు కోట్లాది రూపాయలు తెచ్చి నల్లబాళెం, పార్లపల్లి, దుగ్గుంట లాంటి గ్రామాలకు రోడ్లు వేయించాను.

పేదలకు రూ.5కే అన్నం పెట్టేందుకు పొదల కూరులో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయించాను. ఇన్ని చేసిన నాకు ఓటు వేసేం దుకు పొదలకూరు మండల ప్రజలు ఎందుకు ఆలోచిస్తున్నారు. ఈ ఒక్కసారి సర్వేపల్లి ఎమ్మె ల్యేగా నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# చంద్రబాబు సీఎం కావాలని పాదయాత్ర

**నందిగామ, మహానాడు:** చంద్రబాబు సీఎం కావాలని కోరుకుంటూ నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం చెన్నారావుపాలెం నుంచి ఎర్రుపాలెం మండలం జమలాపురం స్వయంభూ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు వరకు మహిళా కార్యకర్తలు పాదయాత్ర చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం చంద్రబాబు సీఎం కావాలని వేడుకున్నారు. జూన్ 4న ఫలితాల్లో టీడీపీ మెజారిటీ స్థానాల్లో గెలుపొందాలని ఆకాంక్షించారు.



# వైసీపీ నాయకులపై మహిళల తిరుగుబాటు

- పంచిన చీరలను ఇళ్లపైకి విసిరికొట్టారు
- ప్రలోభాలకు దూరంగా పినపళ్ల గ్రామం

**అంబేద్కర్ కోనసీమ జిల్లా, మహానాడు:**
ఆలమూరు మండలం పినపళ్లలో శనివారం రాత్రి వైసీపీ నాయ కులకు షాక్ ఇచ్చారు. వారు పంచిపెట్టిన చీరలను తమకు వద్దంటూ వారి ఇళ్ల మీదకు విసిరికొట్టారు. వైసీపీ 300 మంది మహిళలు మాకుమ్మడిగా వెళ్లి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మహిళల తిరుగుబాటుతో పినపళ్ల గ్రామం ఆదర్శ గ్రామంగా నిలిచింది. అంతేకాకుండా మిగిలిన గ్రామాలలో కూడా ఇదే మార్పు వస్తుందని, తిరుగుబాటు చేస్తే అవినీతి చేసే నాయకుడు ఒకడు కూడా ఉండరని సర్పంచ్ సంగీత సుభాష్ తెలిపారు. కుట్రలు, కుతంత్రులు చేసే వైసీపీ చిల్లర రాజకీయాలకు ఇక చెల్లవని హితవుపలికారు. ఓటు అనే ఆయుధంతో మనం సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. ఇదే పోరాటం, ఇదే మార్పు, ఇదే సంచలనం, ఇదే స్ఫూర్తితో పినపళ్ల గ్రామాన్ని రాష్ట్రంలో ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పనిచేస్తున్న సర్పంచ్ సంగీత సుభాష్‌కు ప్రతిఒక్కరూ అండగా నిలుస్తున్నారు. పినపళ్ల గడ్డ జనసేన అడ్డా అని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు కొత్తపేట నియోజకవర్గం కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు, ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మధుర్‌ను గెలిపించాలని సర్పంచ్ సంగీత సుభాష్ పిలుపు నిచ్చారు.

# సజ్జల భార్గవ్‌రెడ్డిపై చర్యలు తీసుకోండి

- చంద్రబాబుపై ఫేక్ వీడియోతో వైసీపీ కుట్రలు
- ఎన్నికల కమిషన్‌కు దేవినేని ఉమ ఫిర్యాదు



**అమరావతి, మహానాడు:**
ఏఎన్‌ఐకు చంద్రబాబు ఇచ్చిన ఇంటర్వ్యూపై దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ సోషల్ మీడియాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆదివారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిట లె రిజర్వేషన్లు రద్దు చేస్తామని చంద్రబాబు చెప్పినట్లు ఒక ఫేక్ వీడియోను తయారు చేసి వైసీపీ అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేశారు. కులాల మధ్య విభేదాలు సృష్టించి ఎన్ని కలకు ఒక్కరోజు ముందు రాజకీయ లబ్ధిపొందాలని వైసీపీ కుట్ర పన్నిందని పేర్కొన్నారు. తమకు అనుకూలంగా చంద్రబాబు మాటలను వక్రీకరించి వీడియో సృష్టించారని తెలిపారు. వైసీపీ సోషల్ మీడియా హెడ్ సజ్జల భార్గవ్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, ఈ నకిలీ వీడియోను ప్రసారం చేయకుండా ఎన్నికల సంఘం అడ్డుకోవాలని కోరారు.



# మాల, మాదిగ, రెల్లి నేతలతో సుజనాచౌదరి సమావేశం

**విజయవాడ, మహానాడు:**
విజయవాడలో పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి నివా సంలో ఆదివారం ఉదయం ఆత్మీయ సమావేశం సమావేశం జరిగింది. మాల మహానాడు నాయకులు మల్లెల వెంకట్రావు, బండి బాలయోగి, మాదిగ దండోరా నేత పేరుపోగు వెంకటేశ్వరావు, రెల్లి సంఘం జాతీయ అధ్యక్షుడు భూపతి అప్పారావు, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కె.వి.అప్పా రావు, వడ్డెర సంఘం నేత వేముల సీతారామ్, ప్రోగ్రాం స్ట్రాటజిస్ట్ రామచంద్ర బోసు, సుజనా ఆర్మీ నుంచి సాంబశివ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల ఆర్.డి.విల్సన్ సమన్వయంతో మాల, మాదిగ, రెల్లి బహుజన వేదిక సదస్సు విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



# ధర్మవరం, జమ్మలమడుగులో కేంద్ర బలగాలు

- **హైకోర్టు తీర్పును తక్షణమే అమలు చేయండి**
- **డీజీపీ, ఎన్నికల ప్రధానాధికారికి బీజేపీ వినతి**

**అమరావతి, మహానాడు:**
హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కు మార్ మీనా, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాకు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశా రు. ధర్మవరం, జమ్మలమడుగు పోలింగ్ కేంద్రాలలో అవాంచనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉన్నందున కేంద్ర భద్రతా బలగాలను నియమించాలని కోరారు. స్పందించిన ఎన్నికల ప్రధానాధికారి సోమవారం ఉదయం 10 గంటల లోపు తీసుకున్న చర్యలపై రిపోర్ట్ సమర్పించాలని డీజీపీని ఆదేశించారు. కోర్టు ఉత్తర్వులను అనుసరించి ఎస్ఆర్ స్థాయి ప్రత్యేక పోలీసు అధికారితో పాటు కేంద్ర భద్రతా బలగాలను నియమిస్తున్నట్లు బీజేపీ ప్రతినిధులకు డీజీపీ వివరించారు. ఎన్నికలు సజావుగా జరుగుతాయని హామీ ఇచ్చారు. సీఈవో, డీజీపీని కలిసిన వారిలో బీజేపీ సీనియర్ నాయకులు కిలారు దిలీప్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామినిశర్మ, అడ్వొకేట్ బాచన హనుమంత రావు, సీనియర్ నాయకులు జయప్రకాష్ ఉన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 13, మే 2024



# భీమవరం రైల్వేస్టేషన్‌లో గోనె ప్రకాశరావు



**భీమవరం:**
కాకినాడ నుంచి హైదరాబాద్ వెళ్లే రైలు 12 గంటలు ఆలస్యం కావడంతో భీమవరం రైల్వేస్టేషన్‌లో సేదదీరుతూ కనిపించారు మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశరావు. ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ వచ్చి ఆయన కొన్నిరోజులుగా రైళ్లు, బస్సులు, ఆటోల్లో తిరుగుతూ సర్వేలు చేస్తున్నారు. అంతరాలు లేని తెలుగు సమాజాన్ని కాంక్షించే ఆయన జీవితం నేటి తరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకం.




## ప్రత్యామ్నాయ రాజకీయ
# సంస్కృతితోనే ప్రజాస్వామ్యం

- **ప్రలోభాలకు లొంగకుండా ప్రజల్లో చైతన్యం అవసరం**
- **పౌరసంస్థలు, మేధావులు బాధ్యత తీసుకోవాలి**
- **రాజకీయ పార్టీలు ఎన్నికల సంస్కరణలకు పూనుకోవాలి**
- **నెదర్లాండ్ ప్రొఫెసర్ వార్డ్ బెరన్ స్కాట్**

**గుంటూరు, మహానాడు:**
భారతదేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ సంస్కృతిని ప్రోత్స హించడం ద్వారానే భారతీయ ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని ప్రపంచ ప్రఖ్యాతగాంచిన ప్రముఖ రాజనీతి మానవీయ శాస్త్ర ప్రొఫెసర్ వార్డ్ బెరన్ స్కాట్ పేర్కొన్నారు. నెదర్లాండ్‌కు చెందిన ఆయన అంతర్జాతీ య ఖ్యాతిగాంచిన యూనివర్సిటీ ఆఫ్ ఆమ్‌స్టర్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తూ భారత్, ఇండోనేషి యాలో ఎన్నికల తీరును పరిశీలించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా గుంటూ రులో శనివారం రాత్రి జన చైతన్య వేదిక కార్యాలయాన్ని సందర్శించి పౌర సంస్థల ప్రతినిధులతో చర్చించారు. ఆయనతో పాటు కింగ్స్ కాలేజీ లండన్‌కు చెందిన ప్రొఫెసర్ విగ్నేష్ కార్తీక్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌కు చెందిన పూర్వ ప్రొఫెసర్ కొండవీటి చిన్నయ్య సూరి భారతీయ ఎన్నికల తీరుతెన్నులపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రొఫెస ర్ వార్డ్ బెరన్ స్కాట్ ప్రసంగిస్తూ ప్రపంచంలో ఎన్నికలలో డబ్బు పాత్ర బలంగా ఉన్న దేశాలు అభివృద్ధి చెందలేకపోయాయన్నారు. ఇదే పరిస్థితి భారతదేశంలో ఉత్పన్నమవు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు, మద్యం, కుల మతాల ప్రలోభాలకు లోను కాకుండా ప్రజలను చైతన్యవంతులను చేసే బాధ్యత బలమైన పౌర సంస్థలు, మేధావులు తీసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీలు తక్షణమే ఎన్నికల సంస్కరణలకు పూనుకో వాలని తెలిపారు.

### రాజకీయ పార్టీలకు ప్రభుత్వ నిధులు కేటాయించాలి

ప్రొఫెసర్ విగ్నేష్ కార్తీక్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు ఎన్నికల నిధులు ప్రజల నుం చి సేకరించాలని, ప్రభుత్వాలు కూడా కొంతమేరకు నిధులు ఇవ్వడం ద్వారానే రాజకీ య కార్పొరేటీకరణను నివారించవచ్చని పేర్కొన్నారు. ఎన్నికలలో డబ్బు ప్రభావం తగ్గటానికి ఓటర్లలో నైతిక బలం పెరగాలని అభిప్రాయపడ్డారు.

### వ్యక్తి కేంద్రంగా రాజకీయాలతో విఘాతం

ప్రముఖ రాజనీతి శాస్త్ర ప్రొఫెసర్ కొండవీటి చిన్నయ్య సూరి ప్రసంగిస్తూ భారతదేశంలో రాజకీయ పార్టీల మధ్య ఉన్న సైద్ధాంతిక వైవిధ్యాలు కనుమరుగయ్యాయని అన్నారు. ప్రాంతీయ పార్టీలు కుటుంబ పార్టీలుగా మారుతూ వ్యక్తి కేంద్రంగా రాజకీయాలు నడప డం ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ ప్రపంచంలో అత్యధిక ఎన్నికల వ్యయం జరుగుతున్న దేశాలలో భారతదేశం ముందుందని అన్నారు. కార్పొరేట్ రాజకీ యాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల బరిలో కేవలం వెయ్యి కుటుంబాలు మాత్రమే పోటీ పడుతున్నాయని అన్నారు. సేవా తత్పరులు , మేధావులు, ప్రజల సమస్యలపై అవగాహన ఉన్న చైతన్యవంతులైన వ్యక్తులు ఎన్నికల్లో పోటీ పడలేకపోతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్చాగోష్ఠిలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రత్యూష సుబ్బారావు, మానవత సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, రేట్ పేయిర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఓ.నారాయణరెడ్డి, ఆమ్ ఆద్మీ నేత శివప్రసాద్, ఏపీ టీచర్స్ ఫెడరేషన్ నేత కోట రమేష్, తెలుగు భాషోద్యమ సంస్థ కన్వీనర్ వి.రంగారావు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ చిల్లర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ డబ్బు, మద్యం పంచుతున్నా
# చర్యలు తీసుకోరా?

- **సీ విజిల్‌కు ఫిర్యాదు చేస్తే దొంగలతో కుమ్మక్కవుతారా?**
- **తక్షణమే నిలువరించకపోతే తమ కార్యకర్తలు రంగంలోకి దిగుతారు**
- **కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ హెచ్చరిక**



**కరీంనగర్, మహానాడు:**
కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఒక్కో ఓటుకు రూ.వెయ్యి, మందు బాటిల్ పంపిణీ చేస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ ఆరోపించారు. అధికార పార్టీ నేతలు బరితెగించి బాహాటంగానే డబ్బు, మద్యం పంపిణీ చేస్తుంటే ఎన్నికల సంఘం అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ అంశంపై 'సీ విజిల్' యాప్‌లో ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోకపోగా డబ్బులు పంచు తున్న నేతలకు సమాచారం పంపి సహకరిస్తున్నారని మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీ పైసలతో అడ్డదారుల్లో గెలవాలని చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగంగా పెద్ద ఎత్తున డబ్బులను డంప్ చేశారని తెలిపారు. ఒక్కో ఓటుకు రూ.వెయ్యి, ఇంటికి మందు బాటిల్ చొప్పున 15 లక్షల మందికి పంపిణీ చేస్తూ ఓట్లు కొని గెలవాలని అడ్డదారులు తొక్కుతోంది. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తోందని మండిపడ్డారు.


### అధికారులు, పోలీసుల సహకారం లేకుండా సాధ్యమా?

అధికారులు, పోలీసుల సహకారం లేకుండా ఇంటింటికీ డబ్బుల పంపిణీ సాధ్యమా? కళ్లముందే డబ్బులు పంచుతున్నారని ఫిర్యాదులు వస్తున్నా ఎన్నికల కమిషన్ చోద్యం చూడటం వెనుక మర్మమేంది? అట్లాంటప్పుడు ఎన్నికల కమిషన్ ఎందుకు? ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గంపై ప్రత్యేక నిఘా పెట్టాలని కోరారు. డబ్బు, మద్యం పంపిణీ చేస్తున్న పార్టీలు, నాయకులపై తీవ్రమైన చర్యలు తీసుకోవా లని కోరారు. లేనిపక్షంలో బీజేపీ కార్యకర్తలే డబ్బులను గుంజుకుని ప్రజలకు పంచే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. కరీంనగర్ పార్లమెంట్ ప్రజలు డబ్బులకు అమ్ముడు పోయే వాళ్లు కాదనే సంగతిని గుర్తుంచుకోవాలని హితవుపలికారు.

# దొంగే దొంగ దొంగ అన్నట్లు సజ్జల వ్యాఖ్యలు

## హింసా రాజకీయాలు జగన్ రక్తంలోనే ఉన్నాయి
## - మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహన్ రావు

**అమరావతి,మహానాడు:**
దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని మాజీ ఎంపి



కంభంపాటి రామ్మోహన్ మండిపడ్డారు. టీడీపీ హింసా రాజకీయాలు చేయబోతోంది..పోలింగ్ బూత్ లలో అల్లర్లు సృష్టిస్తుంది అన్న సజ్జల వ్యాఖ్యల వెనుకే ఏదో కుట్ర ఉందనే అనుమానం కలుగుతుందని కంభంపాటి రామ్మోహన్ రావు అన్నారు.

హింసా రాజకీయాలు, పోలింగ్ అక్రమాలు, దాడులు అనేది జగన్, వైసీపీ రక్తంలోనే ఉన్నాయని కంభంపాటి అన్నారు. నామినేషన్లు వేయకుండా, ప్రజలు సక్రమంగా పోలింగ్ కు వెళ్లకుండా అల్లర్లు సృష్టించిన చరిత్ర వైసీపీదే అని ఆయన అన్నారు. రేపటి ఎన్నికల్లో పెద్ద ఎత్తున హింసకు దిగేందుకు వైసీపీ పన్నాగం పన్నిందని....ఆ కుట్ర బయటకు రాకుండా టీడీపీ పై ముందు గానే ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఎంపీ అన్నారు.

తామే నేరాలు చేయడం... వాటిని వేరే వారిపై నెట్టేయడం అనేది వైసీపీ పార్టీ సిద్దాంతం అని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామనే ఫ్రస్టేషన్ సజ్జల వ్యాఖ్యల్లో స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. రాష్ట్రంలో ప్రశాతంగా ఎన్నికలు జరగాలి అనేదే తమ అభిమతమని...దీనిపై ఎన్నికల సంఘం దృష్టిపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.


నిత్యం ఫేక్ ప్రచారాలు, డీప్ ఫేక్ వీడియోలే వైసీపీలో ఓటమి భయానికి సాక్ష్యం అని మాజీ ఎంపీ కంభంపాటి అన్నారు.

## జగన్‌ని సమర్ధించే వాళ్ళని
# ఎలా అర్ధం చేసుకోవాలి?

**మహానాడు:**
5 సంవత్సరాల వినాశనం తరవాత కూడానా ?

రాష్ట్ర భవిష్యత్తుపై తమ పిల్లల జీవితాలు ఆధారపడి ఉన్నాయని తెలియని అజ్ఞానమా?

తాము ఓటు వేసి ఎన్నుకొనే వాళ్ళకు మంచి సంస్కారం



అవసరం లేదనే అభిప్రాయమా?

అధికారం కోసం ఇంట్లో వాళ్ళను హత్యలు చేసినా తప్పులేదనే ఉద్దేశ్యమా?

తమ స్వంత సంపాదన కోసం రాష్ట్రాన్ని చిందర వందర చేసినా నాకేం నష్టం అనే ఆలోచనా?

విచ్చలవిడిగా దొరుకుతున్న గంజాయి వలన భావితరాలు నాశనం అవుతున్నాయంటే, నా పిల్లలు ఇక్కడ లేరుగా అనే నిర్లక్ష్యమా?

### జగన్ అభిమానులూ...ఆలోచించండి

గంజాయితో నాశనం అయిన పిల్లల్లో మన పిల్లలు ఉంటే ఆ బాధ మనకు తెలిసేది...

కనబడకుండా పోయిన ఆడపిల్లల్లో మన ఇంటి అమ్మాయి ఉంటే ఆ క్షోభ మనకు అర్థం అయేది.

ఆక్రమణకు గురి అయిన ఆస్థుల్లో మన ఆస్థి ఉంటే ఆ నిస్సహాయత మనకు అవగాహన అయ్యేది.

రౌడీయిజం వలన చనిపోయిన వ్యక్తుల్లో మన కుటుంబ సభ్యులుంటే ఆ కడుపు మంట మనకు తెలిసి వచ్చేది.

కుసంస్కారంతో జగన్ బృందం చేసిన చెత్త వ్యాఖ్యలు మన అమ్మనో, భార్యనో, చెల్లినో అని ఉంటే ఆ వేదన మనకు అర్ధమయ్యేది...

ఓటు వేసే ముందు కొంచం మనసుతో ఆలోచించండి. మనకున్న రాజకీయ విబేధాల కంటే రాష్ట్రం ప్రగతి, పిల్లల భవిష్యత్తు ముఖ్యమని అర్ధం చేసుకోండి..

కనిపెంచిన తల్లి కూడా సమర్ధించని వ్యక్తి

అసలు స్వరూపం అర్ధం చేసుకోటానికి ప్రయత్నించండి

**- ఆర్.ఆర్.**

8


జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 13, మే 2024
















# అర్థమైందా రాజా?!

## – దటీజ్ బాబు

(మార్తి సుబ్రహ్మణ్యం)

మొన్న.. దర్శిలో.. మిట్ట మధ్యాహ్నం, *47* డిగ్రీల ఎండ. *75* ఏళ్ళ బాబు.. చొక్కా మొత్తం చెమటతో తడిసి పోయింది.. అంత డీహైడ్రేషన్‌లో ఆపకుండా గంట సేపు జనాలతో మాట్లాడారు. భారీ వర్షంలోనూ తడుస్తూనే గంటల పాటు ప్రసంగించే ఓర్పు ఆయన సొంతం.

కుర్రాళ్లే ఎండకి అల్లాడిపోతుంటే, ఆయిన ఎలా అలా ఎండలో ఉండగలుగుతున్నారని అందరూ ఆశ్చర్యపోయారు! అదే సీఎం-వైసీపీ అధినేత జగన్ ఎండ దెబ్బ తగలకుండా, ఏసీ బస్సులో ప్రచారం చేశారు.వయసులోనే కాదు. కష్టపడే తత్వంలోనూ ఇద్దరికీ అదే తేడా!

*75* ఏళ్ల వయసులో కూడా చంద్రబాబు తిరుమల మెట్లు కుర్రాడిలా చకచకా ఎక్కేశారు. అదొక రికార్డు! పొలం గట్లపై నుంచి అవలీలగా జంప్ చేసిన నవ యువకుడాయన. కానీ యువకుడైన జగన్, కిందకు వంగి కొబ్బరికాయ కొట్టేందుకు నడుం వంచలేక, రాయినే పైకి తెప్పించి కొట్టిన వైచిత్రి. సోషల్‌మీడియా ట్రోల్స్ చూస్తే, జగన్ విమర్శిస్తున్నట్లు.. ఎవరు ముసలాడు? ఎవరు యువకుడన్నది తేలిపోతుంది.

లక్ష్యానికి ప్రాతిపదిక వయసు కాదు. సాధించాలన్న పట్టుదల, చిత్తశుద్ధి. అది బాబులో పుష్కలంగా ఉందన్నది, మొన్నటి సెగల సెల్సియస్‌లో కూడా ఎన్నికల ప్రసంగమే నిలువెత్తు నిదర్శనం. చొక్కా మొత్తం ఎండ వేడికి తడిసిపోయినా, చెక్కుచెదరకుండా ఎన్నికల ప్రసంగం పూర్తి చేసిన శ్రామికుడు. ఇప్పుడు అర్థమైందా రాజా?!





Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144